జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 4 సంచిక 302 | హైదరాబాద్, ఆగష్టు 22 ఆదివారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

# అహ్మద్ షా మసూద్ అంటే తాలిబన్లకు వణుకు ఎందుకు..?

## తాలిబన్ల దురాక్రమణపై సింహంలా గర్జిస్తున్న పంజ్‌షిర్ ప్రాంతం

అఫ్ఘానిస్థాన్‌ను కొన్ని రోజుల వ్యవధిలోనే మెరుపు వేగంతో ఆక్రమించేసిన తాలిబన్లు ఒక ప్రాంతంలో మాత్రం కాలు పెట్టలేకపోతున్నారు. దేశాన్నంతటినీ ఆక్రమించామన్న విజయ గర్వంతో ఊగిపోతున్న తాలిబన్ ఫైటర్లు ఎలాగైనా అక్కడ అడుగు పెట్టాలని ఇరవయ్యేళ్లకు పైగా విశ్వప్రయత్నాలు చేసినా కనీసం టచ్ చేయలేకపోయారు. ఆ ప్రాంతానికి చెందిన ఓ నేత పేరు వింటేనే వారి వెన్నులో వణుకు పుడుతోంది. ఇప్పుడు ఆ ప్రాంతమే అఫ్ఘానిస్థాన్ రాజకీయ వ్యూహాలకు కేంద్ర బిందువుగా మారింది. తాలిబన్ల దురాక్రమణపై సింహంలా గర్జిస్తున్న ఆ ప్రాంతమే పంజ్‌షిర్. ఆ నాయకుడే ఒకప్పుడు అక్కడ గెరిల్లా పోరాటంలో కీలకంగా వ్యవహరించిన అహ్మద్ షా మసూద్. అసలు తాలిబన్లకు తలవంచని పంజ్‌షిర్ ప్రత్యేకత ఏమిటి? రాక్షసత్వానికి మారుపేరైన తాలిబన్లకు అహ్మద్ షా మసూద్ అంటే ఎందుకంత భయపడేవారు?

**పంజ్‌షిర్ ఎక్కడుంది?**

హిందూకుష్ పర్వత శ్రేణులకు సమీపంలో కాబుల్‌కు ఉత్తరాన 150 కి.మీల దూరంలో పంజ్‌షిర్ ప్రావిన్స్ ఉంది. దాదాపు లక్షకు పైగా జనాభా కలిగిన ఈ ప్రాంతంలో తజిక్ జాతికి చెందిన ప్రజలే అత్యధికం. పంజ్‌షిర్ అంటే సంస్కృతంలో ఐదు సింహాలు అని అర్థం. ఈ ప్రాంతానికి ఆ పేరు ఎందుకు వచ్చిందో తెలుసుకోవాలంటే 11వ శతాబ్దపు చరిత్ర ఆనవాళ్లోకి వెళ్లాల్సిందే. అప్పట్లో వరద నీటిని అడ్డుకొనేందుకు ఐదుగురు సోదరులు ప్రయత్నించారట. మహ్మద్ గజనీకి వారు ఓ ఆనకట్టను నిర్మించినట్టు అక్కడి స్థానిక చరిత్రలు పేర్కొంటున్నాయి. అక్కడి ప్రజల్లో పోరాట పటిమకు తోడు అడవులు ఆ ప్రాంతానికి కోటలా రక్షణగా నిలవడం అదనపు బలంగా





చెప్పుకోవచ్చు.

**పేరుకు తగ్గట్టే.. సింహంలా గర్జన!**

కొన్ని శతాబ్దాల కాలంగా పంజ్‌షిర్ ఓ ప్రతిఘటన ప్రాంతంగా ఉండటంతో అటు విదేశీ బలగాలు గానీ, ఇటు తాలిబన్లు గానీ కాలు పెట్టలేకపోతున్నాయి. పంజ్‌షిర్ పేరుకు తగ్గట్టే అక్కడి ప్రజల్లో తెగింపు చాలా ఎక్కువ. అనేక తిరుగుబాట్లకు ఈ ప్రాంతమే వేదికగా నిలిచింది. గతంలో తాలిబన్ల పాలనను తుదముట్టించడంలోనూ ఈ ప్రాంతానిదే కీలక పాత్ర. అక్కడి ప్రజల్లో ఉన్న ఉద్యమ స్ఫూర్తిని మరింతగా రగిలించి వారిని మార్గదర్శకత్వం చేసిన వారిలో తాలిబన్ వ్యతిరేక నాయకుడు అహ్మద్ షా మసూద్. ఆయన తాలిబన్ల అంతానికి అహర్నిశలు కృషిచేశారు. 1970–80లలో సోవియట్ రష్యా దండయాత్రను తిప్పికొట్టడంతో పాటు 1996–2001లో తాలిబన్ల రాక్షస పాలనపై అవిశ్రాంత పోరాటం జరిపిన యోధుల్లో ఆయన పాత్ర కీలకం.

**తాలిబన్లను తరిమికొట్టి.. పంజ్‌షిర్ సింహంగా ప్రజల మనస్సుల్లో నిలిచి..**

అహ్మద్ షా మసూద్.. కేవలం రాజకీయ నేత మాత్రమే కాదు.. మిలటరీ కమాండర్. సోవియట్ యూనియన్ 1979–1989 దండయాత్రను శక్తివంతమైన గెరిల్లా కమాండర్‌గా ప్రతిఘటించారు. 1990లలో ప్రత్యర్థులకు వ్యతిరేకంగా ప్రభుత్వ సైనిక విభాగానికి నాయకత్వం వహించారు. ఆ తర్వాత తాలిబన్ స్వాధీనంలోకి అఫ్గన్ వెళ్లాక వారి దుష్ట పాలనకు వ్యతిరేకంగా ప్రధాన ప్రతిపక్ష కమాండర్‌గా తన చివరి శ్వాస వరకు పోరాడారు. ఉత్తర కూటమిని ఏర్పాటు చేశారు. 2001లో ఆయన యూరప్‌ను సందర్శించి తాలిబాన్లకు పాకిస్థాన్ మద్దతు లేకుండా ఒత్తిడి చేయాలంటూ యూరోపియన్ పార్లమెంట్ నేతలను కోరారు. తాలిబన్ పాలనలో అఫ్ఘాన్ ప్రజలు భయంకరమైన పరిస్థితులు ఎదుర్కొంటున్నారని, మానవతా దృక్పథంతో సాయం చేయాలని కూడా అభ్యర్థించారు. తాలిబన్లు, ఆల్‌ఖైదాలు కలిసి నకిలీ విలేకరుల వేషాల్లో మీడియా ఇంటర్వ్యూ చేస్తూ 2001 సెప్టెంబర్ 9న జరిపిన ఆత్మాహుతి దాడిలో ఆయన ప్రాణాలు కోల్పోయారు. ఆ తర్వాత రెండు రోజులకే అమెరికాపై ఆల్‌ఖైదా దాడులు చేయడం యావత్ ప్రపంచాన్ని ఆందోళనకు గురిచేసింది. ఇదే చివరకు నాటో దళాలు అఫ్ఘాన్‌పై దాడి చేయడం, మసూద్ దళాలతో ఆ బలగాల స్నేహానికి దారితీసింది. ఆ తర్వాత ఉత్తర కూటమి తాలిబన్ల రాక్షస పాలనకు వ్యతిరేకంగా రెండు నెలల పాటు సుదీర్ఘ పోరాటం జరిపింది. డిసెంబర్ 2001 డిసెంబర్ నాటికి తాలిబన్ల పాలనను అంతం చేసి విజయం సాధించింది. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన హమీద్ కర్జాయ్.. అహ్మద్ షా మసూద్‌ను నేషనల్ హీరో (మరణానంతరం) ప్రకటించడంతో పాటు ఆయన మరణం రోజును సెలవు దినంగా నిర్ణయించారు.

**తాలిబన్లకు సవాళ్లు ఇక్కడి నుంచే..!**

ప్రస్తుతం పంజ్‌షిర్ ప్రాంతమే రాజకీయ (మిగతా 2లో..)

## కాళేశ్వరం బ్యారేజీలకు పెరుగుతున్న ఇన్‌ఫ్లో

మహదేవపూర్,ఆగష్టు 21, ప్రజాపాలన ప్రతినిధి: కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలో నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ, అన్నారం బ్యారేజీలకు ఇన్‌ఫ్లో క్రమంగా పెరుగుతూ వస్తోంది. శనివారం మేడిగడ్డ బ్యారేజీలోకి 4.23లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో చేరుతుండగా 44గేట్లను ఎత్తి 5.30లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. అన్నారం బ్యారేజీలోకి 74,913 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో చేరుతుండగా 13గేట్లను ఎత్తి 29,500 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శనివారం మేడిగడ్డ బ్యారేజీలో 12.79 టీఎంసీల నీరు నిల్వ ఉండగా 98.90 మీటర్ల నీటిమట్టం నమోదైనట్లు అధికారులు తెలిపారు. అన్నారం బ్యారేజీలో 7.06 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు చెప్పారు.



## రైతుల శ్రేయస్సే టీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం: కేటీఆర్

హైదరాబాద్,ఆగష్టు 21, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ రైతుల శ్రేయస్సు కోసం టీఆర్ఎస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుంది అని తెలుపుతూ రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు. అప్పులు లేని రైతులుగా చూడాలనేదే ప్రభుత్వ సంకల్పం అని ఆయన స్పష్టం చేశారు. 2014లో రూ. లక్ష వరకు రుణమాఫీ చేస్తామని ఇచ్చిన వాగ్దానం మేరకు.. 35.19 లక్షల మంది రైతులకు రూ. 16144.10 కోట్ల రుణాలను మాఫీ చేశామన్నారు. 2018లో కూడా రైతుల రుణమాఫీ కోసం వాగ్దానం ఇచ్చాం. కరోనా సమయంలో కూడా ప్రభుత్వం తన వాగ్దానాన్ని నిలబెట్టుకుంది. రూ. 50 వేల వరకు రుణమాఫీ ద్వారా 9 లక్షల మంది రైతులకు సాయం చేశామని తెలిపారు. రుణమాఫీ చేసిన సీఎం కేసీఆర్, వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డికి కేటీఆర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేసిన కేసీఆర్



హైదరాబాద్,ఆగష్టు 21, ప్రజాపాలన ప్రతినిధి: రాఖీ పౌర్ణమి సందర్భంగా తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు శుభాకాంక్షలు తెలియజేశారు. దేశవ్యాప్తంగా జరుపుకునే 'రక్షా బంధన్' పండుగ సహోదరత్వానికి ప్రతీకగా నిలుస్తుందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జీవితాంతం తమకు అండగా వుండాలని ఆడబిడ్డలు తమ అన్నాదమ్ముల్లకు అనురాగంతో చేతికి రక్షా బంధనాన్ని కట్టడం గొప్ప సందర్భంగా సిఎం కేసీఆర్ తెలిపారు. రక్షాబంధన్ సాంప్రదాయం భారతీయ జీవన ఔన్నత్యానికి నిదర్శనమని, ప్రజల్లో సోదర, సహోదరత్వాన్ని మరింతగా పెంచుతుందని సిఎం కేసీఆర్ ఆకాంక్షించారు.

## కాంగ్రెస్‌కి ఓనర్స్ లేరు: రేవంత్‌రెడ్డి



శంషాబాద్, ఆగష్టు 21, ప్రజాపాలన ప్రతినిధి: "కాంగ్రెస్‌కి ఓనర్ లేరు. ఎవరి కష్టపడితే వాళ్లే ఓనర్స్. కష్టపడటానికి సిద్ధంగా ఉండండి. కష్టపడి పనిచేస్తే అధికారంలోకి వస్తాం" అని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లోని మైఫెయిర్ కన్వెన్షన్ హాల్లో శనివారం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి రేవంత్‌రెడ్డితో పాటు ఏఐసీసీ ఇన్‌చార్జి మాణిక్కం ఠాగూర్, షబ్బీర్ అలీ, మల్లు రవి, సంపత్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ నాయకులు ఎంతో మంది పెద్ద నాయకులయ్యారు. వైఎస్సార్, చంద్రబాబు, కేసీఆర్ లాంటి ఎంతో మంది నేతలను యూత్ కాంగ్రెస్ అందించిందని తెలిపారు.

# కాబూల్ ఎయిర్‌పోర్ట్‌లో 150 మంది బంధీ..



కాబూల్, ఆగష్టు 21, ప్రజాపాలన ప్రతినిధి:ఆఫ్ఘనిస్తాన్ రాజధాని కాబూల్‌లోని ఖర్జాయ్ విమానాశ్రయం వద్ద సుమారు 150 మందిని తాలిబన్లు బంధించినట్లు తెలుస్తోంది. గత ఆదివారం కాబూల్‌ను తాలిబన్లు హస్తగతం చేసుకున్న తర్వాత.. ఆ దేశం నుంచి పారిపోయేందుకు పౌరులు విమానాశ్రయానికి బారులు తీరుతున్నారు. ఎయిర్‌పోర్ట్ వద్ద హృదయవిదారకర దృశ్యాలు కనిపిస్తున్నాయి. పిల్లలతో ఇనుప కంచెలను దాటేందుకు ప్రయత్నిస్తున్న దృశ్యాలు అందర్నీ కలచివేస్తున్న విషయం తెలిసిందే. కొందరైతే కంచె అవతల ఉన్న సైనికుల చేతుల్లోకి తమ పిల్లల్ని వదిలేస్తున్నారు. తాము ప్రాణాలు దక్కించుకోకున్నా.. కనీసం తమ పిల్లల్ని అయినా సురక్షిత ప్రాంతాలకు తీసుకువెళ్లాలని వేడుకుంటున్నారు.

ఖండించిన తాలిబన్

150 మందిని కిడ్నాప్ చేసినట్లు వస్తున్న వార్తలను తాలిబన్ ప్రతినిధి అహ్మదుల్లా వసీక్ ఖండించారు. ఆఫ్ఘన్ మీడియాతో ఆయన ఈ విషయాన్ని తెలిపారు. అయితే దీని గురించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. తాలిబన్ల చెరలో ఉన్న భారతీయులు క్షేమంగా ఉన్నారని, వారిని త్వరలోనే విడిచిపెట్టనున్నట్లు వార్తలు వస్తున్నాయి.

85 మంది తరలింపు

ఆఫ్ఘనిస్తాన్‌లో చిక్కుకున్న వారిని తరలించేందుకు అన్ని దేశాలు తమ ఎంబసీల ద్వారా తరలింపు ప్రయత్నాలు మొదలుపెట్టాయి. ఇప్పటికే ఇండియా రెండు సైనిక విమానాల ద్వారా వందల మందిని తరలించింది. ఇవాళ కూడా ఓ సైనిక విమానం 85 మంది భారతీయులతో బయలుదేరింది. తజకిస్తాన్ మీదుగా ఆ విమానం ఇండియా వస్తున్నట్లు తేలింది. ఇక అమెరికా కూడా తమ దేశీయుల్ని కాపాడేందుకు భారీ ఆపరేషన్ చేపట్టింది. అయితే ఖర్జాయ్ విమానాశ్రయానికి వేలాదిగా వస్తున్న పౌరుల్ని నియంత్రించడం కష్టంగా మారింది. దీంతో తాలిబన్లు వారిని బంధిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఆఫ్ఘన్ జైళ్లలో ఉన్న పాక్ ఉగ్రవాదులను తాలిబన్లు విడిచిపెడుతున్నారు.

కాబూల్‌లో అగ్రనేత బరాదార్

తాలిబన్ సహ వ్యవస్థాపకుడు ముల్లా అబ్దుల్ ఘనీ బరాదార్ శనివారం కాబూల్ చేరుకున్నారు. ఆఫ్ఘనిస్తాన్‌లో ప్రభుత్వ ఏర్పాటు గురించి ఆయన కీలక సమావేశాలు నిర్వహించనున్నారు. జిహాదీ నేతలు, రాజకీయవేత్తలతో బరాదార్ ప్రభుత్వ ఏర్పాటుపై నిర్ణయం తీసుకోనున్నారు. గత ఆదివారం తాలిబన్లు కాబూల్‌ను వశపరుచుకున్న విషయం తెలిసిందే. అధ్యక్షుడు అష్రఫ్ ఘనీ దేశం విడిచి పారిపోయిన నేపథ్యంలో (మిగతా 7లో..)

Ph : 040-23233989
SNEHA MACS Ltd.
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED."
E-mail : info.hyd@snehamacsltd.com
Visit us : www.snehamacsltd.com
బహుజన బ్యాంకు నిర్మాణం కోసం
రండి.. కదలి రండి...!
బహుజన ఆర్థికాభివృద్ధితోనే కులరహిత సమాజం ఏర్పడుతుంది. - డా॥ బి.ఆర్. అంబేడ్కర్
గత 12 సం॥లగా డిపాజిట్ హోల్డర్లకు అధిక వడ్డీని ఇస్తూ...
30 వేల కుటుంబాలకు ఆర్థిక పరమైన సేవలను అందిస్తూ..
విజయవంతంగా ప్రగతిని సాధిస్తున్నాం.
SNEHA MACS LTD. SINCE 12 YEARS SUCCESSFUL
SNEHA GROUP OF ORGANISATIONS SNEHA CLUB 20 YEARS CELEBRATIONS
బహుజనులకు విజ్ఞప్తి
మీరు స్నేహ మాక్స్‌లో సభ్యులుగా చేరండి.
డిపాజిట్స్ చేయండి అధిక వడ్డీని పొందండి.
తోటి పేద బహుజనులకు సహరించండి.
స్నేహ పెన్షన్ స్కీమ్‌లో చేరండి
సంవత్సరానికి 11% వడ్డీ చొప్పున
ఒక లక్ష డిపాజిట్ పై రూ. 11,000/- పొందండి.
నెలవారి వడ్డీ కూడా పొందే సౌకర్యం.
మీ డిపాజిట్ 7 సం.లో రెట్టింపు
బహుజన బ్యాంకు నిర్మాణంలో భాగస్వామ్యంకై
రండి... కదలిరండి...!
జై ఫూలే జై భీమ్ జై బహుజన జై భారత్
Sn. డా॥ కె. శివ భాగ్యారావు బహుజన IRS - vrs
ఫౌండర్ & ఛైర్మన్
సంప్రదించండి
హైదరాబాద్ 7660027682 7842106355
పొన్నూరు 998991763
విజయవాడ 9000621111
తిరుపతి 94400 77239
విశాఖపట్నం 0891-2791205 7660027696

# జయ ప్రకాష్ రాపోలు అధ్వర్యంలో..
# మధిర మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం



మధిర, ఆగష్టు 21, ప్రజాపాలన ప్రతినిధి:మధిర మండల,పట్టణ కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం మధిర పట్టణంలోని మల్లు భట్టి విక్రమార్క క్యాంప్ కార్యాలయం నందు జరిగినది. మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంసెట్టి కిషోర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మధిర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ రాయప్రోలు ప్రకాష్ రాపోలు మరియు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువాళ్ల దుర్గా ప్రసాద్ హాజరయ్యారు ఈ సందర్భంగా జయప్రకాష్ రాపోలుమాట్లాడుతూ ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ చాలా బలంగా ఉందని రాష్ట్రంలో రేవంత్ రెడ్డి, మల్లు భట్టి విక్రమార్కఇద్దరి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ పరుగులు పెడుతుంది అని అన్నారు, గ్రామస్థాయి నుండి ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలని రాబోయే కాలంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయేనని దానికోసం గ్రామస్థాయి నుంచి కార్యకర్తలు గ్రామ కమిటీలు,అనుబంధ సంఘాల కమిటీ లు చురుకుగా పని చేసి కాంగ్రెస్ పార్టీ ని అధికారం లోకి తీసుకురావటానికి కృషి చేయాలని అన్నారు. అలాగే దళిత బంద్ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో ప్రతి కుటుంబానికి వర్తింపజేయాలని గ్రామాల్లో సంతకాల సేకరణ చేయాలని వాటిని తాసిల్దార్ కార్యాలయంలో అందజేయాలని వారు కోరారుఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ముక్క శేఖర్ గౌడ్ మధిర టౌన్ అధ్యక్షులు మిర్యాల రమణ గుప్తా కిసాన్ సెల్ అధ్యక్షులు దుంప వెంకటేశ్వర్ రెడ్డి %ంఎ%సెల్ అధ్యక్షుల దా రా బాలరాజు బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చి రామయ్య యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ ఐఎన్టియుసి అధ్యక్షులు కోరం పల్లి చంటి ఎస్టీ సెల్ అధ్యక్షుడు తేజావత్ బాలు నాయక్ మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ ఫయాజ్ పట్టణ ఎస్సీసెల్ అధ్యక్షులు గద్దల లాలయ్య పట్టణ ఐఎన్టియుసి అధ్యక్షులు ఎస్ కే బాజీ ఎంపీటీసీ చిలకబత్తిని జయరాజు సర్పంచి గొర్రె బొచ్చు ప్రకాశం అమ్మ పులి బండ్ల చిట్టి బాబు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు సొసైటీ డైరెక్టర్స్ వనమా పిచ్చయ్య కనక పూడి కరుణాకర్ మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు మహిళలు అద్దంకి మంజీర గద్దల రాణి వనపర్తి కళావతి పట్టణ డివిజన్ అధ్యక్షులు గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ,

# ప్రైవేట్ స్థలములో నిర్వహించే నర్సరీని
# పల్లె ప్రకృతి వనంలోకి మార్చాలి: జిల్లా కలెక్టర్ పౌసుమి బసు





వికారాబాద్ బ్యూరో 21 ఆగస్ట్ ప్రజా పాలన : ప్రైవేటు స్థలంలో నిర్వహించే నర్సరీని పల్లె ప్రకృతి వనంలకి మార్చాలని జిల్లా కలెక్టర్ పౌసుమి బసు అన్నారు. శనివారం వికారాబాద్ మండలంలోని పాతూర్ గ్రామాన్ని జిల్లా కలెక్టర్ పౌసుమి బసు ఆకస్మికంగా సందర్శించి పల్లె ప్రకృతి వనం, డంపింగ్ యార్డ్, వైకుంఠదామం నిర్మాణపు పనులను, గ్రామంలో పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలో ప్రైవేటు స్థలంలో నిర్వహిస్తున్న హరితహారం నర్సరీని పల్లె ప్రకృతివనం లోకి మార్చాలని ఆదేశించారు. ఇందుకు అవసరమైన నీటి సదుపాయం కొరకు బోరు మంజూరు చేయడం జరుగుతుందని సూచించారు. ఒక ఎకరా స్థలంలో గల పల్లె ప్రకృతివనం లో నాటిన మొక్కలు బాగున్నాయని ప్రశంశించారు. ఇంకా ఖాళీగా ఉన్న స్థలంలో మొక్కలు నాటాలని ఆదేశించారు. గ్రామంలో నిర్మించిన డంపింగ్ యార్డ్ డీ ఆర్ సి సెంటర్ను పరిశీలించారు. ప్రతిరోజు గ్రామంలో తడి చెత్త పొడి చెత్త సేకరణ సక్రమంగా జరుగుతుందా లేదా అని సర్పంచ్ దొడ్ల లలిత నర్సింహారెడ్డి కార్యదర్శి సుహాసినిని అడిగి తెలుసుకున్నారు. డంపింగ్ యార్డ్ కు ముండ్ల మొక్కలతో ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామంలోని వీధులతో పాటు ఇంటింటా తిరిగి పరిశుభ్రత, నీరు నిలువకుండ తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించారు. నిరుపయోగంగా ఉన్న వస్తువులలో వర్షపు నీరు నిలువకుండ చూడాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని మలేరియా, డెంగీ తదితర సీజనబుల్ వ్యాధులు సోకకుండా జాగ్రత్తలు వహించాలని ప్రజలకు సూచించారు. ప్రతి వారం డ్రైడే గా నిర్వహించాల న్నారు. గ్రామంలో 30 సంవత్సరాలు పైబడిన వారిని గుర్తించి మధుమేహం, హై టెన్షన్ వ్యాధులను గుర్తించి వారికి వైద్య సేవలు అందేటట్లు చూడాలని ఆశా వర్కర్లను ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న వైకుంఠదామం పనులను పరిశీలించి వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. దారిలో ప్రధాన రహదారికి ఇరువైపులా నాటిన అవెన్యూ ప్లాంటేషన్ ను పరిశీలించారు.అంతకు ముందు గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని పరోశీలించారి. ఉపాధి హామీ కూలీలు (జాబ్ కార్డు హెూల్డర్స్ ) తెలియజేసే రిజిస్టర్ ను, గ్రామ సభలు నిర్వాహంచే రిజిస్టర్, ఇతర రిజిస్యేర్లను పరిశీలించారి. దారిలో వెళుతుండగా హనుమంత్ రెడ్డి అనే యువ రైతును కలెక్టర్ పలకరించి ఈ సారి ఏ పంట వేస్తున్నావని అడుగగా, రైతు స్పందిస్తూ తన 5 ఎకరాల పొలంలో వాము పంట వేస్తున్నామని రైతు తెలియజేసి నాడు. ఇంతకు క్రితము పత్తి పంట వేస్తుంటిని కలెక్టర్ కు తెలియజేసి నారు. పంట మార్పిడి వల్ల అధిక లాభాలు వస్తున్నాయని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ కృష్ణన్, ఎంపీడీఓ సుభాషిణి, వికారాబాద్ ఎంపీపీ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## 15 మంది లబ్ధిదారులకు
## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



ఎర్రుపాలెం ప్రజాపాలన ప్రతినిధి 21: ఖమ్మం జిల్లా పార్లమెంట్ సభ్యులు శ్రీ నామా నాగేశ్వరరావు మరియు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు చొరవతో ఎర్రుపాలెం మండలం కి చెందిన 15 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎంపీ నామా నాగేశ్వరరావు గారి క్యాంపు కార్యాలయం నందు ఎంపీ నామా గారి మరియు .జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు చేతుల మీదుగా అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేవరకొండ .శిరీష . గారుడిసిసిబి డైరెక్టర్ ఐలూరు వెంకటేశ్వర్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు రామకృష్ణ సర్పంచుల సంఘం అధ్యక్షుడు మొగలి అప్పారావు మరియు ఎరుపాలెం సొసైటీ అధ్యక్షులు మూల్పూరి శ్రీనివాసరావు బనిగండ్లపాడు సర్పంచ్ పుల్లారెడ్డి మహిళా అధ్యక్షురాలు ఉమామహేశ్వరి బుచ్చిరెడ్డిపాలెం సర్పంచ్ రేణుక కృష్ణా రెడ్డి . శీలం నారాయణ రెడ్డి పెద్ద గోపవరం వైస్ ప్రెసిడెంట్ శేఖర్ రెడ్డి . ఎర్రుపాలెం టిఆర్ఎస్ నాయకులు షేక్ మౌలానా గారు షేక్ హుస్సేన్ కొత్తపాలెం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు హరి శివ నామ సేవాసమితి సభ్యులు కాళేశ్వరరావు. కత్తి నాగేశ్వరరావు బొర్రా నరసింహారావు మరియు యు టిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి బుర్ర వెంకట నారాయణ మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు



# ఇంటింటికి వ్యాక్సినేషన్



బాలాపూర్: ఆగస్టు21, ప్రజాపాలన : అందరూ వాక్సిన్ వేయించుకుని,కరోనా రహిత సమాజం కోసం కృషి చేయాలినీ,అపోహాలు వీడి వాక్సిన్ వేయించుకోవాలినీ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో 12వ డివిజన్ కార్పొరేటర్ యాథం పవన్ కుమార్ ఆధ్వర్యంలో మామిడిపల్లి గ్రామాల్లో ఉన్న రంగనాయకుల కాలనీ స్లమ్ లో నివాసం ఉండే వారి ఇంటి వద్దకే వ్యాక్సినేషన్ ప్రక్రియలో మారి స్వచ్ఛంద సంస్థల తో పాటు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి వ్యాక్సిన్ సెంటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ....

మామిడిపల్లి గ్రామం లోని రంగనాయకుల కాలనీ లో ప్రజలందరికీ వ్యాక్సిన్ పట్ల అపోహలు తొలిగిస్తూ, వ్యాక్సినేషన్ ప్రక్రియలో వారు పాల్గొనేటట్లు మారి స్వచ్ఛంద సంస్థ ఇంటింటి సర్వే నిర్వహించి ప్రతి ఇంటికి వ్యాక్సిన్ అందేలా చర్యలు తీసుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. బాలాపూర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సహకారంతో ప్రజలకు ఇంటి వద్దనే వాక్సినేషన్ అందించే సేవలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, కార్పొరేషన్ అధికారులు, కార్పొరేషన్ కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## భూములు కోల్పోయిన కుటుంబాలు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కి వినతి



యాదాద్రి భువనగిరి జిల్లా, ఆగష్టు 21, ప్రజాపాలన ప్రతినిధి:ఎమ్మార్పీఎస్,ఎం ఎస్ ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు మహాజన నేత మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శనివారం రోజున కేంద్ర సాంస్కృతిక పర్యాటక ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రివర్యులు శ్రీ కిషన్ రెడ్డియాదాద్రి భువనగిరి జిల్లా పర్యటనకు విచ్చేసిన సందర్భంగాయాదాద్రి పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలకడం జరిగింది.కేంద్ర క్యాబినెట్ మంత్రిగా పదవి చేపట్టినందుకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అదేవిధంగాకేంద్రం వద్ద చాలా రోజుల నుండి పెండింగ్ లో ఉన్న ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టి ఆమోదించాలని

అదేవిధంగా వై టి డి ఎ అభివృద్ధి లో భాగంగా భూములు కోల్పోయిన దళిత కుటుంబాలకు జీవనోపాధి కల్పించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మంత్రి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు నా మిత్రుడు మందకృష్ణ మాదిగ పక్షాన నా పక్షాన ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియ చేస్తున్నామని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నేత జిల్లా ఇంచార్జ్ నల్ల చంద్ర స్వామి మాదిగ జాతీయ నాయకులు మంద శంకర్ ఎస్ ఎఫ్ జిల్లా కో ఆర్డినేటర్ ఇటుకల దేవేందర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు భుడిదా జానీ మాదిగ, సుంచు ప్రేమ్ మాదిగ, గోపి నాగరాజు మాదిగ, భుడిదా సింహాద్రీ మాదిగ,ఎం ఎస్ ఎఫ్ నాయకులు ఆకారపు లక్ష్మీ నారాయణ మాదిగ తదితరులు పాల్గొన్నారు.





## తాలిబాన్ వద్ద బందీలుగా ఉన్న భారతీయులను విడిపించాలి

**..కల్లేడ భూమయ్య , రాజుగౌడ్ ఎరుకల**

మంచిర్యాల బ్యూరో, ఆగస్టు21, ప్రజాపాలన : అఫ్గనిస్టాన్ ఆక్రమించిన తాలిబాన్ వద్ద బందీలుగా ఉన్న భారతీయులను వెంటనే విడిపించాలని తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కల్లేడ భూమయ్య , రాష్ట్ర సోషల్ మీడియా ఇంఛార్జి అధికార ప్రతినిధి రాజుగౌడ్ ఎరుకల కోరారు. శనివారం దుబాయ్ నుంచి ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఉద్యోగరీత్యా వెల్లినటువంటి వారిని యుద్ధ ప్రాతిపది కన ఇండియాకు క్షేమంగా చేరుకునే విధముగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలు విమర్శలు పక్కన పెట్టి ఒకరికి ఒకరు సహకరించుకుంటు ముందుకు సాగాలి అన్నారు.అదేవిధంగా ఆఫ్గనిస్తాన్ లో ఉన్న అరాచక పాలనా పరిస్థితుల్లో భారతీయులు ఇండియాకు రావడానికి 1650 మంది ధరకాస్తు చేసుకుంటే దానిలో కొద్ది మందిని మాత్రమే ఇండియాకు తీసుకురావడంలో కేంద్ర ప్రభుత్వం సక్సెస్ అయ్యిందని పేర్కొన్నారు, మిగితా వారు ప్రాణాలు అరిచేతిల్లో పెట్టుకొని బిక్కు బిక్కుమంటూ కాలాన్ని వెల్లదిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ ప్రకటన లో దుబాయ్ ఇంఛార్జి మహమ్మద్ ఆలీమ్, రాష్ట్ర కార్యదర్శి అమరగొండ మల్లేష్, దుబాయ్ కన్వీనర్ బండి గంగారాం తదితరులు ఉన్నారు.

## అహ్మద్ షా మసూద్ అంటే తాలిబన్లకు వణుకు ఎందుకు..?

(మొదటి పేజీ తరువాయి)

వ్యూహాలకు కేంద్రబిందువుగా మారుతోంది. అఫ్గాన్ జాతీయ ప్రతిఘటనకు వేదికగా నిలుస్తోంది. ఈ ప్రాంతానికి చెందిన అహ్మద్ షా మసూద్ తనయుడు అహ్మద్ మసూద్, ఇప్పటి వరకు అఫ్గన్ ఉపాధ్యక్షుడిగా ఉన్న అమ్రుల్లా సలేహ్, బిస్మిల్లాఖాన్ మొహమ్మది తదితర కీలక నేతలు తాలిబన్ల దురాక్రమణను సవాల్ చేస్తున్నారు. ఆ దిశగా వారు సన్నాహాలు జరుపుతుండటం చర్చనీయాంశంగామారింది. తాలిబన్లు కాబుల్‌ను కైవసం చేసుకున్న మరుక్షణమే ఆ దేశ అధ్యక్షుడిగా ఉన్న అష్రఫ్ ఘనీ ప్రాణభయంతో భారీగా డబ్బుతో యూఏఈకి పారిపోయి తలదాచుకోగా.. ఆ దేశ తొలి ఉపాధ్యక్షుడిగా ఉన్న అమ్రుల్లా సలేహ్ మాత్రం తాలిబన్లకు తలవంచేది లేదని ధైర్యంగా ప్రకటించారు. ప్రస్తుతం దేశం లోపలే ఉన్నానని, ఆపద్ధర్మ దేశ అధ్యక్షుడిని కూడా తానేనని ప్రకటించుకున్నారు. మరోవైపు, అహ్మద్ మసూద్ కూడా తన తండ్రి మార్గంలోనే వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నట్టు ప్రకటించారు. తాలిబన్ ఫైటర్లపై పోరాటానికి పశ్చిమ దేశాల మద్దతును కోరుతున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పొంగులేటి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,, సుజాతనగర్ ఆగష్టు 21, ప్రజా పాలన ప్రతినిధి :దంపతులను ఆశీర్వదించిన పొంగులేటి, సుజాతనగర్ మండల పరిధిలోగల చిన్న తండా గ్రామం లో శనివారం జరిగిన ఎంపీపీ విజయలక్ష్మి గారి మరిది కుమార్తె వివాహ మహోత్సవం వేడుకలకు హాజరై అక్షంతలు వేసి నవ వధూవరులను పూజిత శ్రీరామ్ .దంపతులను మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నవ దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో లో టి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గోపాల్ రావు ,లింగం పిచ్చి రెడ్డి, భక్తుల రమేష్ బాగా ,మోహన్ రావు ,చిమట నాగేశ్వర్రావు ,తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలు అరికట్టేందుకు ప్రజల్లో అవగాహన అవసరం



రంగారెండ్డి జిల్లా(ప్రజాపాలన ప్రతినిధి) సైబరాబాద్ పోలీసు జాగృతి పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు . చేవెళ్ల మండలం మల్కాపూర్" గ్రామం "చేవెళ్ల" పీఎస్ పరిమితుల్లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి చేవెళ్ళ సీఐ విజయభాస్కర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సైబరాబాద్ పోలీస్ కళాబృందం చట్టపరమైన అవగాహన, షీ టీమ్స్, యాంటీ ర్యాగింగ్ , ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా యొక్క ప్రతికూల ప్రభావాలు, సామాజిక దుర్మార్గాలు, విద్యార్థుల పాత్ర, షీ టీమ్స్, చట్టపరమైన అవగాహన, డ్రగ్స్ దుర్వినియోగం, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసం, మొబైల్ వినియోగంపై అవగాహన కార్యక్రమం ద్వారా ప్రజలను చైతన్యం చేసేందుకు నడుం బిగించారు. , రోడ్డు ప్రమాదాలు, మానవ అక్రమ రవాణా మొదలైనవి గూర్చి కూడా ఈ కార్యక్రమంలో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పిఎస్ చేవెళ్ల సిబ్బంది భాస్కర్ , పెట్రోలింగ్ సిబ్బంది , పీసిలు, గ్రామ సర్పంచ్: శేరి శివ రెడ్డి , డిప్యూటీ సర్పంచ్: ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రవీందర్, మాజీ సర్పంచ్ యాదైహ్, డి పురుషోత్తం కో ఆప్షన్ మెంబర్, కళాబృందం ఇంఛార్జ్ ఏ ఆర్ ఎస్సై, నాగరాజు కళాబృందం టీమ్ సభ్యులతో పాటు ఈ కార్యక్రమానికి మొత్తం 300 మంది ప్రజలు హాజరయ్యారు.

## దళిత బంధు రాష్ట్రమంతా అమలు చేయాలి



ఎర్రుపాలెం ఆగష్టు 21, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మేరకు ఈ రోజు ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దళిత బంధు నిమిత్తం ఒక్క హుజురాబాద్ నియోజకవర్గం మే కాకుండా రాష్ట్రం మొత్తం అమలు చేయాలని అలాగే ఎర్రుపాలెం మండలంలో అన్ని గ్రామాలు దళిత, గిరిజనలకు ఒక వినతి పత్రం పై సంతకాలు సేకరణ చేసి %వీ=నా% గారికి వినతి పత్రాలు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇవ్వడం జరుగుతుందని మధిర నియోజకవర్గం ఇంచార్జి రాపోలు జయప్రకాష్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్ గారు జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మొక్క రాజశేఖర్ గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి తెలియపరిచారు... ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు, శీలం శ్రీనివాసరెడ్డి, సెల్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాసరావు, సొసైటీ అధ్యక్షులు కడియం శ్రీనివాసరావు, మధిర నియోజకవర్గం యూత్ ప్రధాన కార్యదర్శి దేవరకొండ రాజీవ్ గాంధీ, %×చీఖజ% అధ్యక్షులు శీలం నర్సిరెడ్డి, పిల్లి బోసు, సీనియర్ నాయకులు శీలం ప్రతాప్ రెడ్డి, మామూనూరు సర్పంచ్ మారబత్తుల మోహనరావు, టౌన్ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్, కంచర్ల వెంకటనర్సయ్య, దేవరకొండ ఏడుకొండలు యూత్ నాయకులు రాజేష్

## 12 లక్షలతో సీసీ రోడ్డు డ్రైనేజీ పనులు ప్రారంభోత్సవం



మేడిపల్లి, ఆగస్టు21 (ప్రజాపాలన ప్రతినిధి) :పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధి 5వ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ బొడిగే స్వాతి కృష్ణ గౌడ్, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్ లతో కలిసి మేయర్ జక్క వెంకట్ రెడ్డి మున్సిపల్ సాధారణ నిధులు అంచనా రూ12.00లక్షల వ్యయంతో పాత పర్వతపుర్లో గల మసీదు నుంచి మెయిన్ రోడ్ వరకు సీసీ రోడ్డు మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు షేక్ ఇర్ఫాన్, నాయకులు బొడిగే కృష్ణా గౌడ్, డివిజన్ వాసులు గున్నాల అశోక్ రెడ్డి, పీసర్ల సత్తిరెడ్డి, బద్దం అంజిరెడ్డి, మర్రి జంగారెడ్డి, ఇ కృష్ణ రెడ్డి, మునికుంట్ల సహదేవ గౌడ్, నిమ్మగుడెం ఆంజనేయులు, నరహరి, మసీదు పెద్దలు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## మనుమసిద్ధి కవితా పోటి విజేతలు వీరే

వలిగొండ ప్రజా పాలన ప్రతినిధి మనుమ సిద్ది కవన వేదిక జాతీయ అధ్యక్షుడు దుప్పటి రమేష్ బాబు,ప్రధాన కార్యదర్శి నల్లురమేష్, కార్యదర్శి జగన్నాధం రాంమోహన్ ల ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా'రక్షారేఖ'శీర్షికనజాతీయ స్థాయిలో నిర్వహించిన కవిత పోటీలో నేడు ఫలితాలను ప్రకటించడం జరిగిందని మనుమసిద్ధి రాష్ట్ర ప్రచారకార్యదర్శి నాశబోయిన నరసింహ అన్నారు. విజేతలుగా ఎంపికైన కవులు:కోరాడ అప్పలరాజు - వైజాగ్,అన్నం శివకృష్ణ ప్రసాద్ నెల్లూరు,కిలపర్తి దాలినాయుడు- విజయనగరం,నాశబోయిన నరసింహ -నల్గొండ,వనపర్తి గంగాధర్ - హన్మకొండ, జూపూడి సుధారాణి - కృష్ణా జిల్లా,నెల్లూరు వెంకట లక్ష్మీ - కర్నూల్,కాదంబరి శ్రీనివాసరావు - వైజాగ్, మీసాల చిన గౌరి నాయుడు - బొబ్బిలి,డాక్టర్ చీదెళ్ల సీతాలక్ష్మి - హైదరాబాద్,పోతుల ఉమాదేవి - హన్మకొండ,జి.అశోక్ కుమార్ - అనంతపురం,అవధానంఅమృతవల్లి - హైదరాబాద్,మనోజ్ కౌశిక్ - అనంతపురం,చోడా రామలక్ష్మి - గుంటూరు, సిహెచ్.వి.శేషాచారి- హన్మకొండ,చాడ శ్రీనివాస్ - శ్రీకాకుళం,జంగా వంశీకృష్ణ - ప్రకాశం జిల్లా,ఎం.పి.ఊర్మిళా జ్యోతి - మహబూబ్ నగర్,మద్దెల సరోజన - జగిత్యాల,విజేతలకు మరియు పాల్గొన్న కవులందరికీ మనుమసిద్ధి కవన వేదిక జాతీయ కార్యవర్గం హృదయ పూర్వక అభినందనలు తెలిపారు.

# జర్నలిస్టుల పాత్ర ఎనలేనిది

## సుజాతనగర్ లో ఘనంగా ప్రెస్ క్లబ్ ప్రారంభం జర్నలిస్ట్ యూనియన్ నాయకులకు సన్మానం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ ఆగష్టు 21, ప్రజాపాలన ప్రతినిధి:సమాజహితం కోరే జర్నలిస్టుల పాత్ర ఎనలేనిదని టి యు డబ్ల్యూ జే (టి జె ఎఫ్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్, ) టి యూ డబ్ల్యూ జే (ఐ జే యు)జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇమంది ఉదయ్ కుమార్ అన్నారు. సుజాతనగర్ మండల కేంద్రంలో ఏర్పాటైన ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని పలువురు నాయకులతో కలిసి శనివారం వారు ప్రారంభించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రెస్ క్లబ్ స్థలం చాలా విలువైందని,అందరికీ ఉపయోగపడే విధంగా కృషి చేయాలన్నారు. జర్నలిస్టులు నైపుణ్యం పెంచుకొనే విధంగా వార్తలు రాయాల్సి ఉందని తెలిపారు. త్వరలో జిల్లా వ్యాప్తంగా మీడియా అకాడమీ అద్వర్యంలో వృత్తి నైపుణ్యా శిక్షణా తరగతులను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. కొత్త ఒరవడిని సృష్టిస్తూ,వార్తల్లో నూతనత్వం ఉండేలా వార్తలు రాయాలని, ప్రజల మన్ననలు పొందుతూ వృత్తి పరంగా ఎదగాలని ఆకాంక్షించారు. జర్నలిస్టులకు ప్రభుత్వం అక్రిడేషన్ కార్డులు,బస్ పాసులు, ఇళ్ళు, ఇళ్ల స్థలాలు అందజేయాలని కోరారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగా సీతారాములు, బి ఎస్ పి పార్టీ జిల్లా అధ్యక్షులు ఎర్రా కామేష్, జలగం యువసేన నాయకులు యాకుబ్ అలీ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చే దిశగా జర్నలిస్టులు నిజమైన వార్తలు రాయాలని సూచించారు.

యూనియన్ నాయకులకు సన్మానం ప్రెస్ క్లబ్ కార్యాలయం ప్రారంభానికి ముఖ్య అతిధులుగా హాజరైన ) టీయూడబ్ల్యూజే (టి జె ఎఫ్) జిల్లా అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్, టెంజు జిల్లా అధ్యక్షులు వట్టికొండ రవి,టెంజు జిల్లా ఉపాధ్యక్షులు చింతాల వెంకట నరసింహారావు,)టి యు డబ్ల్యూ జే( టి జె ఎఫ్) జిల్లా ఉపాధ్యక్షులు ఏ.లక్ష్మణ్,) టీయూడబ్ల్యూజే (ఐ జే యు) జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇమంది ఉదయ్ కుమార్,) టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా భాద్యులు ఎండీ షఫీ,చీమకుర్తి రామకృష్ణ, ప్రైమ్ 9 స్టాఫ్ రిపోర్టర్ ఓగిరాల దుర్గారావు, పోరు న్యూస్ ప్రతినిధి అఫ్జల్ పఠాన్ తదితరులను ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ ఛైర్మన్ బత్తుల వీరయ్య, సొసైటీ ఛైర్మన్ మండే వీర హనుమంతరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా రాంబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోడా హరి నాయక్,ఎంపీటీసీ బత్తుల మానస, సీపీఎం రాష్ట్ర నాయకులు కాసాని బి ఎస్ పి పార్టీ జిల్లా అధ్యక్షులు ఎర్రా కామేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగా సీతారాముల, చింతలపూడి రాజశేఖర్, తాళ్ళూరి శ్రీనివాసరావు, టీఆర్ఎస్ నాయకులు లింగం పిచ్చిరెడ్డి,బత్తుల రమేష్,గాజుల సీతారామయ్య,గరికె సాంబయ్య, సీపీఎం నాయకులు కొరబోయిన నాగేశ్వరరావు, వీర్ల రమేష్,కంచర్ల కామేశ్వరరావు,సీపీఐ నాయకులు కొమారి హనుమంతరావు, కొమారి కృష్ణ,వేల్పుల భాస్కర్, జలగం యువసేన నాయకులు చింతలపూడి జగన్, గాని వీరభద్రరావు, యాకుబ్ అలీ, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బత్తుల శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులు కిశోర్, మహేష్, ఉపేందర్, అశోక్,కనక మౌలా,భరత్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా రహదారుల నిర్మాణం: జడ్పీ చైర్ పర్సన్ సునీతారెడ్డి




వికారాబాద్ బ్యూరో 21 ఆగస్ట్ ప్రజా పాలన : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా రహదారుల నిర్మాణాలు చేపట్టనున్నామని జడ్పి చైర్ పర్సన్ సునీతా రెడ్డి తెలిపారు. శనివారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని మద్గుల్ చిట్టెంపల్లి సమీపంలో ఉన్న డిపిఆర్ సి భవనంలో ప్రధాన మంత్రి గ్రామ్ సడక్ యోజన జిల్లా స్థాయి సదస్సు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జడ్పి చైర్ పర్సన్ మాట్లాడుతూ.. గ్రామాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నా వ్యవసాయ రంగం అభివృద్ధి సాధించాలన్నా ఉపాధి అవకాశాలు మెరుగు పడాలంటే గ్రామాలకు రోడ్డు సౌకర్యం చాలా ముఖ్యమైనదని పేర్కొన్నారు. 2000 సంవత్సరం నాటికి మన దేశంలో సుమారు 40 శాతం గ్రామాలకు ఎలాంటి రోడ్డు సౌకర్యం లేకుండా ఉండేవని గుర్తు చేశారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని భారత ప్రభుత్వం 25 డిసెంబర్ 2000 సంవత్సరంలో ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఈ పథకానికి సంబంధించి పూర్తి నిధులు ఫేజ్ వన్ లో పూర్తిగా, ఫేజ్ 2 లో 75, 25 నిష్పత్తిలో, ఫేజ్ 3 లో 60, 40 నిష్పత్తి లో కేంద్ర ప్రభుత్వం సమకూర్చుతున్నదని వివరించారు. ఈ నిధులు డీజిల్పై వచ్చు ఉప నుండి 50 శాతం వాటాను ఈ పథకానికి వెచ్చించారని అన్నారు.

పథకం యొక్క ఉద్దేశం :

వెయ్యి జనాభాకు పైబడి ఉన్న ప్రతి గ్రామానికి తారు రోడ్డు సౌకర్యం. 500 నుండి 1000 లోపు జనాభా కలిగిన ప్రతి గ్రామానికి మొరము రోడ్డు సౌకర్యం. 250 పైబడి జనాభా కలిగి ఉన్న గిరిజన ఆవాసాలకు మొరము రోడ్డు సౌకర్యం కల్పించడం.

నిబంధనలు :

ఈ పథకం కేవలం గ్రామీణ ప్రాంతాల రహదారులకు మాత్రమే పరిమితం. పట్టణ ప్రాంతాల రహదారులు ఈ పథకం పరిధిలోకి రావు. ఈ పథకంలో రోడ్డు లేని గ్రామాలకు మాత్రమే రోడ్డు సౌకర్యం కల్పించబడును. నిబంధనల ప్రకారం రోడ్డు కలిగి ఉండి అట్టి రోడ్లకు మరమ్మతులు అవసరం ఉన్నను ఎట్టి పరిస్థితులలోనూ ఈ పథకం నందు చేపట్టబడవు. ఈ పథకమునకు ఆవాస ప్రాంతము ప్రాతిపదిక గ్రామపంచాయతీ గాని రెవెన్యూ గ్రామం కావలసిన అవసరం లేదు. కనీసం పొడవు 500 మీటర్లకు పైబడి ఉన్న రహదారులకు మాత్రమే అర్హత ఉంటుంది. 2011 వ సంవత్సరం జనాభా లెక్కల ప్రాతిపదికగా తీసుకోబడుతుంది. అర్హత కలిగిన గ్రామానికి ఏదో ఒక వైపు నుండి మాత్రమే పక్కా రోడ్డు నిర్మించబడుతుంది. ఎక్కువ గ్రామాలను కలుపుతూ అధిక జనాభా సౌకర్యం కలిగించే రహదారులకు ప్రాధాన్యత కల్పించబడింది. దీనికి సంబంధించి కోర్ నెట్వర్క్ ద్వారా సమగ్ర ప్రణాళికను తయారు చేయడం జరిగినది. ఈ సమావేశంలో వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, పరిగి ఎమ్మెల్యే మహేష్ రెడ్డి, జడ్పి వైస్ చైర్మన్ విజయ్ కుమార్, జాయింట్ కలెక్టర్ చంద్రయ్య, జడ్పి సిఈఓ జానకీ రెడ్డి ఈఈపిఆర్ శ్రీనివాస్ రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB | SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

## బోడుప్పల్ కార్పొరేషన్ అభివృద్ధికి 39 కోట్ల 83 లక్షల బడ్జెట్ ఆమోదం



మేడిపల్లి, ఆగస్ట్21 (ప్రజాపాలన ప్రతినిధి) : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో పలు అభివృద్ధి పనుల కొరకు రూ 39 కోట్ల 83 లక్షల బడ్జెట్ ను కేటాయిస్తూ పాలకమండలి ఆమోద ముద్ర వేశారు. బోడుప్పల్ మున్సిపల్ కార్యాలయంలో నగర మేయర్ సామల బుచ్చిరెడ్డి అధ్యక్షనలో ప్లాలక మండలి సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. పలు కీలక అంశాలను ఏజండాలో చేర్చి చర్చించడం జరిగింది. చర్చించిన వాటిలో ముఖ్యమైన అంశాలు.

ఇంటింటి సెల్ఫ్ అసెస్మెంట్ సర్వే కొరకు 6,20,000,

స్వచ్ఛ సర్వేక్షన్ 2022 కార్యక్రమం కొరకు 10 లక్షలు,మరొక 1000 కుక్కల ఏబిసి కార్యక్రమం కొరకు 16 లక్షలు,సిటీ శానిటేషన్ ప్లాన్ కొరకు 10 లక్షలు,28 డివిజన్లలో ఒక్కొక్కరికి 50 లక్షలు అభివృద్ధి పనుల కేటాయించగా సభ్యుల విన్నపం మేరకు మరొక 30 లక్షలు అదనంగా కేటాయించడం,ప్రధాన రహదారులకు బీటీ రోడ్డు మరమ్మతులకు 40 లక్షలు, రా చెరువు సుందరీకరణ కొరకు 20 లక్షలు. %ూజ,ూ% మరియు మహిళ కోటా బడ్జెట్ తో ఆయా డివిజన్లలో 50 లక్షలతో అభివృద్ధి పనులు. ఇండ్ల నుంచి డంపింగ్ యార్డుకు తరలించిన చెత్తను ఎరువుగా మార్చుటకు 5 లక్షలు. ఇంటింటికి మొక్కల పంపిణీకి 1లక్ష మొక్కల కొనుగోలు కు 31.50 లక్షలు. పలు డివిజన్లలో ట్రీ పార్కుల అభివృద్ధి కొరకు 40 లక్షల కేటాయించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ గౌడ్ ,కార్పొరేటర్లు, కో అప్షన్ సభ్యులు మరియు అధికారులు సురేష్ రెడ్డి ,సిబ్బంది పాల్గొన్నారు.

THE A P RAJA RAJESWARI MAHILA CO OPERATIVE URBAN BANK LTD,
7-1-70, Ground Floor, Arunodaya, D K Road, Ameerpet, Hyderabad - 500016
Ph No. 040-23742944

NOTICE OF 24th ANNUAL GENERAL BODY MEETING

Annual General Body Meeting of the A P Raja Rajeswari Mahila Co Operative Urban Bank Ltd., will be held on Saturday the 18th September 2021 at 8.30 A.M. from our Head Office, digitally through Video Conference on account of COVID 19 restrictions and Physically also. The link will share on our Bank's Web Site to transact the following Business:

AGENDA

1. To consider and approve the Annual Report together with Audited Statements of Accounts and Audit Report of the Financial Year 2020-2021.
2. To appropriate the Net Profit of the Bank for the year ending March, 2021.
3. To ratify the Expenditure incurred for the year 2020-2021.
4. To consider and approve the Annual Budget of Income and Expenditure for the Year 2021-2022.
5. To note the list of defaulters (NPAs) as on 31.03.2021.
6. To ratify the action of the Board of Directors for allotment/withdrawal/Transfer of Shares during the period from 01.03.2021 to 30.06.2021.
7. To note and confirm the Investments made/ withdrawn up to 30.06.2021.
8. To approve the appointment of MD/CEO for 3 years up to 30.09.2024.
9. To consider Amendment of Bye Law.
10. To consider Staffing Pattern & Pay Scales.
11. Any other matter with the permission of the Chair.

BY ORDER OF THE BOARD OF DIRECTORS
Place : Hyderabad Sd/-
Date : 22.08.2021 (Managing Director/CEO)

# ప్రజాపాలన

## సంపాదకీయం

ఆదివారం 22, ఆగష్టు 2021

## ఆఫ్ఘనిస్తాన్‌లో అమెరికా ఘోర పరాజయం-గుణపాఠాలు

పాక్ వ్యతిరేక, చైనా వ్యతిరేక వైఖరితో మోడీ ప్రభుత్వం ప్రస్తుతం అనుసరిస్తున్న విధానం మన దక్షిణాసియా దేశాలన్నింటి నుండి ఏకాకిని చేసింది. తన విదేశాంగ విధానాన్ని, వ్యూహాత్మక దృక్పథాన్ని తిరిగి సమీక్షించుకోకపోతే మోడీ ప్రభుత్వం రాబోయే రోజుల్లో మరింత ఘర్షణాయుతమైన ప్రాంతీయ వాతావరణాన్ని ఎదుర్కొనాల్సి వుంటుంది. ఆఫ్ఘనిస్తాన్ పరిణామాలు, బిజెపి ప్రభుత్వాలు అనుసరిస్తున్న హిందూత్వ విధానాల ఫలితంగా దక్షిణాసియాలో పెరుగుతున్న ఇస్లామిక్ తీవ్రవాదం ముప్పు ఇది.

ఆఫ్ఘనిస్తాన్ నుండి అవమానకరమైన రీతిలో అమెరికా వైదొలగడం, ఆఫ్ఘన్ నేషనల్ ఆర్మీ కుప్పకూలడం, అధ్యక్షుడు అష్రఫ్ ఘని దేశం విడిచి పారిపోవడం, తాలిబన్లు చాలా వేగంగా దేశాన్ని స్వాధీనం చేసుకోవడం...అన్నీ దిగ్భ్రాంతికర పరిణామాలే. అమెరికా నేతృత్వంలోని నాటో మిత్రపక్షాలు ఆఫ్ఘనిస్తాన్‌పై దండెత్తి, తాలిబన్ ప్రభుత్వాన్ని కూలదోసిన 20 ఏళ్ళ తర్వాత ఇప్పుడు మళ్లీ తాలిబన్లు అధికారం లోకి వచ్చారు. ఈ రెండు దశాబ్దాల్లోనూ అమెరికా 2 లక్షల కోట్ల డాలర్లుకు పైగా ఖర్చు పెట్టింది. ఆక్రమణ సమయంలో ఆఫ్ఘనిస్తాన్‌లో 1,30,000 నాటో బలగాలు వున్నాయి. నేషనల్ ఆర్మీని నిర్మించడానికి 8800 కోట్ల డాలర్లుకు పైగా ఖర్చు చేసింది. బ్రిటన్, ఇతర నాటో మిత్రపక్షాలు ఖర్చు చేసిన కోట్లాది డాలర్ల మొత్తాలు ఇందులో కలపలేదు.

గత 20 ఏళ్ళలో అమెరికా, పశ్చిమ దేశాలు ఎలా ప్రజాస్వామ్య దేశాన్ని నిర్మించాయన్నదే ప్రస్తుత కథనం. ఇందులో అమెరికా, మిత్రపక్షాల వైమానిక బాంబు దాడుల్లో వేలాదిమంది మరణించిన కథనాలు చేర్చలేదు. ఈ వైమానిక బాంబు దాడుల్లోనే 40 శాతం మంది పౌరులు మరణించారు. అష్రఫ్ ఘని ప్రభుత్వానికి విలువైన ప్రజా మద్దతు లేదు. పైగా అవినీతితో కునారిల్లుతోంది. ఈ లంచగొండితనం సైన్యాన్ని బాగా ప్రభావితం చేసింది. మీడియా కథనాలన్నిట్లో ఉద్దేశపూర్వకంగా ఇమిడివున్న అంశం ఇదే. 2001 సెప్టెంబరు 11 దాడుల తర్వాత అధ్యక్షుడు బుష్ 'తీవ్రవాదంపై యుద్ధం' పేరుతో జరిపిన దాడులు సందేహాస్పదం. ఆఫ్ఘనిస్తాన్‌లో తాలిబన్ పాలన, ఒసామా బిన్ లాడెన్ సృష్టి...అన్నీ కూడా 1980ల్లో ఆఫ్ఘనిస్తాన్‌లో సోవియట్ యూనియన్ బలగాలు వుండడానికి వ్యతిరేకంగా ముజాహిదీన్లు లేవనెత్తిన జిహాద్ ఉత్పత్తులేనని మరువరాదు. జిహాద్ కోసం ఒసామా బిన్ లాడెన్, వివిధ ఇస్లామిక్ తీవ్రవాద శక్తులు ఒక్క చోటకు చేరడం...వీరికి సిఐఎ నిధులు అందించడం, పాకిస్తాన్ ఐఎస్ఐ ద్వారా శిక్షణ అందడం ఇవన్నీ కలిసి చివరకు అల్‌ఖైదాగా మారింది. తాలిబన్‌కి సంబంధించినంత వరకు వారు ఆఫ్ఘన్ ముజాహిదీన్ బలగాల వారసులే. ప్రధానంగా పష్తున్ జాతీయులు.

అధ్యక్షుడు బుష్, నయా ఉదారవాద భావాలు కలిగిన ఆయన సలహాదారులు ప్రారంభించిన ఈ తీవ్రవాదంపై పోరు, అత్యంత వేగంగా అమెరికా సామ్రాజ్యవాదం తన గుత్తాధిపత్య కార్యకలాపాలను చేపట్టే ఒక దురాక్రమణ సాధనంగా మారిపోయింది. ఆఫ్ఘనిస్తాన్ తర్వాత 2003 మార్చిలో అమెరికా తదుపరి లక్ష్యంగా ఇరాక్ వచ్చింది. అత్యంత కపటమైన దురాక్రమణ చర్యలో భాగంగా సద్దాం హుస్సేన్‌కు అల్‌ఖైదాతో సంబంధాలున్నాయని ఆరోపించారు. వాస్తవానికి, అప్పటికి లౌకిక ప్రభుత్వాన్ని నిర్వహించేందుకు అతడిని నాస్తికుడిగా పేర్కొంటూ ఒసామా బిన్ లాడెన్ నిరసించారు. ఇక ఆ తర్వాత లిబియా, సిరియాలకు తీవ్రవాదంపై పోరు విస్తరించడంతో విధ్వంసం కొనసాగింది. ఎక్కడైతే సామ్రాజ్యవాద దురాక్రమణ జరుగుతోందో అక్కడ మరింత తీవ్రవాదం, తీవ్రవాద సంస్థలు పెచ్చరిల్లాయన్నది తిరుగులేని వాస్తవం. ఇరాక్, సిరియాల్లో, అల్‌ఖైదా, అంతకంటే అధ్వాన్నమైన ఇస్లామిక్ స్టేట్ తలెత్తాయి. లిబియా ధ్వంసమైన తర్వాత, వివిధ ఇస్లామిక్ తీవ్రవాద గ్రూపులు ఆవిర్భవించాయి. ఆ తర్వాత వారు తమ ప్రభావాన్ని వాయవ్య ఆఫ్రికాకు విస్తరించారు. సామ్రాజ్యవాద దురాక్రమణ, తీవ్రవాదం రెండూ పక్క పక్కనే సాగాయి.

తాలిబన్‌కు వున్న విప్లవ ప్రతీఘాత ఛాందసవాద స్వభావాన్ని దృష్టిలో పెట్టుకుంటే ఇలా దేశాన్ని స్వాధీనపరుచుకున్న తీరు తీవ్రంగా ఆందోళన కలిగించే పరిణామం. తాలిబన్లు అధికారంలోకి రావడంతో ఆఫ్ఘనిస్తాన్ భవితవ్యం రూపురేఖలు అస్పష్టంగా, అనిశ్చితంగా మారిపోయాయి. జాతుల వైవిధ్యం, మహిళల హక్కులు, మైనారిటీల పట్ల వ్యవహార శైలి వంటి విషయాల్లో తాలిబన్ వ్యవస్థ ఎలా వ్యవహరిస్తుందనే అంశంపైనే అంతా ఆధారపడి వుంది. గతంలోని తాలిబన్ ప్రభుత్వం ఈ మూడు అంశాల్లో దారుణమైన, ప్రగతిశీల నిరోధక వైఖరితో వుండేది. ఆగస్టు 16న ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి అత్యవసరంగా సమావేశమై ఆఫ్ఘనిస్తాన్‌లో నెలకొన్న పరిస్థితులను చర్చించింది. ఆఫ్ఘనిస్తాన్ గడ్డపై ఇస్లామిక్ స్టేట్, అల్‌ఖైదా వంటి తీవ్రవాద గ్రూపులకు ఆశ్రయం కల్పించరాదంటూ లక్ష్మణ రేఖను గీయాలని సమావేశంలో ఒక ఉమ్మడి అవగాహన వచ్చింది. ఇది భారత్‌కు చాలా ఆందోళన కలిగించే అంశం. ఆఫ్ఘనిస్తాన్‌లో భారత ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టులను లక్ష్యంగా చేసుకున్న సిరాజుద్దీన్ హక్కాని వర్గానికి అనుబంధ సంస్థగా తాలిబన్ వుంది.

ఆఫ్ఘనిస్తాన్‌లో అమెరికా పరాజయం భారత్‌కు పలు గుణపాఠాలను నేర్పింది. 2001 ప్రారంభం నుండి అప్పటి వాజ్‌పేయి ప్రభుత్వం ఆఫ్ఘనిస్తాన్‌పై అమెరికా మిలటరీ దాడికి పూర్తిగా మద్దతు ప్రకటించింది. వాస్తవానికి, భారత్ కల్పించిన సదుపాయాలను అమెరికా ఉపయోగించుకోలేదని, అందుకు బదులుగా పాకిస్తాన్‌పై ఆధారపడిందని అసంతృప్తిని వ్యక్తం చేసింది కూడా. ఏళ్ళ తరబడి అమెరికాతో అంటకాగిన వైనంతో చిట్టచివరకు భారత్, అమెరికాకు వ్యూహాత్మక మిత్రపక్షంగా తయారైంది. మోడీ ప్రభుత్వం సంతకాలు చేసిన పలు సైనిక ఒప్పందాలు ఈ పొత్తుకు ఒక సైనిక స్వభావాన్ని ఇచ్చాయి. చతుష్ట కూటమి (క్వాడ్)పై సంతకాలు చేయడం తుది దశ. వ్యూహాత్మకమైన ఈ పొత్తు వల్ల భారతదేశ వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని సమర్ధవంతంగా నిరోధించగలిగారు. స్వతంత్ర విదేశాంగ విధానాన్ని దెబ్బ తీశారు. ప్రధానంగా పశ్చిమాసియాలో తన గుత్తాధిపత్యాన్ని బలోపేతం చేసేందుకే అమెరికా తీవ్రవాదంపై యుద్ధం చేపట్టినట్లైతే...చైనాను నియంత్రించి, ఒంటరిని చేయడానికి అనుసరించిన వ్యూహమే క్వాడ్ ఏర్పాటు. గత వారంలో, విదేశాంగ మంత్రి జై శంకర్ మాట్లాడుతూ, తూర్పున అమెరికాతో పొత్తు వుందని, కానీ పశ్చిమాన ముఖ్యంగా ఆఫ్ఘనిస్తాన్ విషయంలో విభేదాలు వున్నాయని అన్నారు. అంటే, క్వాడ్‌కు కట్టుబడాలని ప్రభుత్వం భావిస్తోంది కానీ ఆఫ్ఘనిస్తాన్‌ను అలా మధ్య లోనే అమెరికా వదిలివేసి వెళ్ళడంపై తన అసంతృప్తిని వ్యక్తం చేశారు.

అమెరికాతో పొత్తుకే ప్రాధాన్యమివ్వడం వల్ల ఈ ప్రాంతంలో భారత్ ఏకాకిగా మారింది. ఇది ఆఫ్ఘనిస్తాన్ విధానంలో స్పష్టమైంది. 1996, 2001 మధ్య తాలిబన్లు అధికారంలో వున్నపుడు భారత్‌తో పాటు నాటోకు మద్దతిచ్చిన రష్యా, ఇరాన్‌లు ఇప్పుడు తాలిబన్‌తో సంబంధాలను పెట్టుకోవడం ఇక్కడ విశేషం. చైనాతో కలిసి వారు ఇప్పటికే, ఆఫ్ఘన్‌ను స్వాధీనం చేసుకోవడానికి ముందుగానే తాలిబన్లతో చర్చలు జరిపారు. పాక్ వ్యతిరేక, చైనా వ్యతిరేక వైఖరితో మోడీ ప్రభుత్వం ప్రస్తుతం అనుసరిస్తున్న విధానం మన దక్షిణాసియా దేశాలన్నింటి నుండి ఏకాకిని చేసింది. తన విదేశాంగ విధానాన్ని, వ్యూహాత్మక దృక్పథాన్ని తిరిగి సమీక్షించుకోకపోతే మోడీ ప్రభుత్వం రాబోయే రోజుల్లో మరింత ఘర్షణాయుతమైన ప్రాంతీయ వాతావరణాన్ని ఎదుర్కొనాల్సి వుంటుంది. ఆఫ్ఘనిస్తాన్ పరిణామాలు, బిజెపి ప్రభుత్వాలు అనుసరిస్తున్న హిందూత్వ విధానాల ఫలితంగా దక్షిణాసియాలో పెరుగుతున్న ఇస్లామిక్ తీవ్రవాదం ముప్పు ఇది. ఈ విధానాలతో మన దేశం ఇటువంటి ప్రభావాలకు మరింతగా గురవుతుంది. మైనారిటీలను వేధించడం ఇటువంటి వాటికి అవసరమైన ప్రాతిపదికను సృష్టిస్తుంది. నిర్దిష్టంగా లౌకికవాద విధానాలను అనుసరించడం వల్లనే ఈ ధోరణిని అడ్డుకోగలం.

భారత్‌తో సన్నిహితమైన చారిత్రక, సాంస్కృతిక సంబంధాలు కలిగిన ఆఫ్ఘన్ ప్రజలు అత్యవసరంగా ఎదుర్కొనే ఆందోళనలను కొన్నింటినైనా ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాల్సి వుంది. శరణార్థులుగా ఇక్కడకు రావాలనుకుంటున్న వారి రాకకు భారత్ చర్యలు తీసుకోవాల్సి వుంది. దేశవ్యాప్తంగా పలు విద్యా సంస్థల్లో చదువుకుంటున్న వందలాది మంది ఆఫ్ఘన్ విద్యార్థులకు సంబంధించి వారి వీసాలను పునరుద్ధరించడమో లేదా పొడిగించడమో చేయాల్సిన అవసరం వుంది. స్కాలర్‌షిప్‌లు, గ్రాంట్ల ద్వారా అవసరం వున్న వారికి ఆర్థిక సాయం అందచేయాల్సి వుంది. ఆఫ్ఘన్ల ప్రయోజాలు, వారి సంక్షేమమే ఆఫ్ఘనిస్తాన్‌పై మన కొత్త విధానంలో కీలకాంశంగా వుండాలి. అంతేకాని భౌగోళిక రాజకీయాధికారం ఇక్కడ పాత్ర పోషించరాదు.

## 'మైనార్టీబంధు'వు ఎప్పుడవుతారు?

సామాజికంగా ఆర్థికంగా వెనుకబాటుతనంతో ఉన్న ముస్లిం మైనార్టీలు ఏ రంగంలోనూ సరైన రీతిలో అభివృద్ధి చెందక అత్తెసరు జీవనం కొనసాగిస్తున్నారు. వీరిలో అత్యధికులు ఇప్పటికీ చిన్న చిన్న పనులు చేసుకుంటూ పొట్ట పోసుకుంటున్నారు. విశ్వనగరంగా పేరొందిన హైదరాబాద్ మహానగరంలో ఇలాంటి పనులు చేసుకునే ముస్లింలు లక్షల్లోనే ఉన్నారు. కులవృత్తులు ఆయా కులాల వారే చేస్తారేమో కానీ అన్ని కులాల పనులు మైనార్టీలు చేస్తున్నారు.ఎన్నికల ముందు ప్రతి రాజకీయ పార్టీ ముస్లిం మైనార్టీల సంక్షేమంపై భరోసా కల్పిస్తూ ఎన్నో వాగ్దానాలను తమ మేనిఫెస్టోలో పొందుపరుస్తుంది. ఎన్నికల అనంతరం ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా అవి హామీలుగానే మిగిలిపోతాయి. ఏ ప్రభుత్వం ఏర్పాటయినా దానికి అండగా ఉండే నగర పార్టీ కూడా ఈ వర్గం అభివృద్ధికి చేసింది తక్కువే అని చెప్పాలి. గతంలో నాలుగు శాతం రిజర్వేషన్ ఇస్తానని చెప్పిన రాజశేఖర్‌రెడ్డిని ఘనంగా గెలిపించినట్లుగానే, స్వరాష్ట్రంలో 12 శాతం రిజర్వేషన్ ఇస్తానని ప్రకటించిన కేసీఆర్‌ను కూడా ఇక్కడి మైనార్టీలు గుండెల్లో పెట్టుకుని గెలుపును బహుమానంగా ఇచ్చారు. ముస్లింలు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని, వారికి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేస్తేనే అభివృద్ధి సాధ్యమని భావించిన కేసీఆర్ ఎన్నికల ముందు 12 శాతం రిజర్వేషన్ ఇస్తానని ప్రకటించి మేనిఫెస్టోలో చేర్చారు. ఆయన అధికారంలోకి వచ్చి ఏడేండ్లు దాటినా మైనార్టీల రిజర్వేషన్ అమలు కాకపోవడం బాధాకరమే. అయినా ఇప్పటికీ వారు ముఖ్యమంత్రిపై నమ్మకంతో, త్వరలో రిజర్వేషన్లు అమలవుతాయనే ఆశతోనే ఉన్నారు. ఆర్థికంగా, బలహీనంగా ఉన్నప్పుడు విద్యను ప్రోత్సహించే పరిస్థితులు ఏమాత్రం ఉండవు. ఆ కారణంగానే విద్యారంగంలో వారు వెనుకబడే ఉంటున్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక చాలా మార్పులు వస్తాయని ఆశపడిన మైనార్టీలు ఇప్పటికీ ఎదురుచూపులు చూస్తూనే ఉన్నారు. ఈ ఏడేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం వీరి కోసం షాదీముబారక్, మైనార్టీ గురుకుల పాఠశాలల ఏర్పాటు, ప్రత్యేక రుణాలు, హజ్‌యాత్రకు సహకారం, రంజాన్ పండుగ సందర్భంగా నిరుపేద ముస్లింలకు దుస్తుల పంపిణీ, మసీదు ఇమామ్, మౌజంలకు వెయ్యి రూపాయల భృతి వంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది. వీటితో పాటు 12 శాతం రిజర్వేషన్ కోసం కమిటీ ఏర్పాటు చేసి అది సమర్పించిన నివేదిక ప్రకారం రిజర్వేషన్లను త్వరలోనే అమలు చేస్తామని, రాష్ట్రంలో ఉర్దూకు సముచిత స్థానం కల్పిస్తామని సీఎం కేసీఆర్ అసెంబ్లీ వేదికగా ప్రకటించారు.ఉర్దూ పాఠశాలలు, కళాశాలల్లో టీచర్ల పోస్టులను త్వరలోనే భర్తీ చేయనున్నట్లు కూడ ప్రకటించారు. అయితే ప్రభుత్వ పథకాలు, హామీలలో షాదీముబారక్, గురుకులాలు తప్ప మిగిలినవేవీ ఆశించిన రీతిలో అమలుకావడం లేదు. రిజర్వేషన్, ఉర్దూ భాష అభివృద్ధి, ఇమాం, మౌజంలకు భృతి వంటి పథకాలు అసంపూర్తిగానే ఉన్నాయి. అదేవిధంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ పథకాల్లో మైనార్టీల వాటా చాలా అంటే చాలా తక్కువే. రైతుబంధు పథకాన్ని ఉదాహరణగా తీసుకుంటే ఈ పథకం ద్వారా లబ్ధిపొందుతున్న వారిలో మైనార్టీలు చాలా స్వల్పసంఖ్యలో ఉంటారు.ముఖ్యమంత్రి కేసీఆర్ అత్యంత ఇష్టంగా తన కుడిచేతికి కట్టుకునే ఇమామే జామీన్‌లా మైనార్టీలు ఇప్పటికీ ఆయన వెంటే ఉన్నారు. ఆ విషయాన్ని పరిగణనలోకి తీసుకుంటూ మైనార్టీల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇప్పటికైనా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలి. రాష్ట్రంలో అన్ని వర్గాలకు ఏదో ఒక పథకం వర్తింపజేస్తున్నప్పుడు మైనారిటీలు మాత్రం మైనార్టీబంధు ఎందుకు కోరకూడదు? ఊరికి పది కుటుంబాలు కూడా ఉండని మైనార్టీల అభివృద్ధి సీఎం కేసీఆర్ తలచుకుంటే ఎంతసేపు? దళితబంధు మాదిరే మైనార్టీబంధు పథకాన్ని ప్రవేశపెట్టి ముస్లింలకు ఆర్థికంగా ఆసరాగా నిలిచి వారి జీవితాల్లో వెలుగులు నింపాలి.

## తాలిబన్ల మిత్రులకు అసలు పరీక్ష?

తాలిబన్లు మళ్లీ అఫ్గాన్ బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో, ఆ దేశ భవిష్యత్తు ప్రత్యేకించి అక్కడి మైనారిటీలు, మహిళలు, బాలికల భవిష్యత్తు.. తాలిబన్లలో ఎవరు ఆధిపత్యం నిరూపించుకుంటారు అనే అంశంపై ప్రధానంగా ఆధారపడి ఉంది. పరస్పర విరుద్ధ ప్రయోజనాలున్న బృందాలతో కూడిన సమీకృత శక్తి తాలిబన్లు. అఫ్గాన్ మతగురువుల ప్రాబల్యంతో దోహాలో రాజకీయ కార్యాలయానికి ప్రాతినిధ్యం వహిస్తున్న నాగరిక స్వభావం కలిగిన రాజకీయ విభాగానికీ, క్షేత్రస్థాయిలో పనిచేసే యుద్ధప్రభువులకూ మధ్య బోలెడన్ని తేడాలున్నాయి. ఈ తాలిబన్ శక్తుల్లో ఎవరిది పైచేయి అవుతుంది అనే అంశంపైనే అఫ్గాన్ల భవిష్యత్తు ఆధారపడి ఉంది. అందుకే మరింత మితవాద స్వభావం కలిగిన తాలిబన్ నేతలను గుర్తించి, వారికి మద్దతునివ్వడం ఇప్పుడు చాలా అవసరం. కాబూల్‌ని తాలిబన్లు కైవసం చేసుకోవడం, అఫ్గాన్ ప్రభుత్వం కుప్పగూలడం జరిగిన తర్వాత కాలం గుర్తించదగినంత ప్రశాంతంగా సాగుతోంది. దుకాణాలు, వ్యాపారాలను చాలా వరకు మూసివేశారు. సాధారణ పౌరులు తమ ఇళ్లలో దాక్కున్నారు. తాలిబన్లు పోలీసు ఫోర్స్‌గా వ్యవహరిస్తూ నగరాన్ని పరిరక్షిస్తున్నారు. కానీ, ఈ సాపేక్ష ప్రశాంతతలో అఫ్గాన్‌లు అసాధారణమైన వాస్తవికతను ఎదుర్కొంటున్నారు. వారు ఇప్పుడు పూర్తిగా కొత్త దేశంలో నివసిస్తున్నారు. అఫ్గానిస్తాన్ నుంచి అమెరికన్ సైనిక బలగాలను పూర్తిగా ఉపసంహరించుకోవాలన్న తన నిర్ణయాన్ని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సమర్థించుకుంటూ, అమెరికన్ అధికారులు ఊహించిన దానికంటే వేగంగా పరిణామాలు జరిగిపోయాయని అంగీకరించారు. బైడెన్ అభిప్రాయం ప్రకారం, అఫ్గానిస్తాన్ రాజకీయ నేతలు చివరకు ఆ దేశాధ్యక్షుడు అష్రఫ్ ఘనీతోపాటు చేతులెత్తేసి దేశం వదిలి పారిపోయినందుకే ఇలా జరిగింది. పైగా అఫ్గాన్ సైన్యం కుప్పకూలిపోయిందని, కొన్ని సందర్భాల్లో పోరాటం చేయకుండానే సైన్యం కూడా చేతులెత్తేసిందని బైడెన్ వ్యాఖ్యానించారు. అయితే అఫ్గానిస్తాన్ క్రియాశీల రక్షణ మంత్రి జనరల్ బిస్మిల్లా ఖాన్ మహమ్మది తన సైన్యం వైఖరిని సమర్థించుకుంటూ ట్వీట్ చేశారు. 'వారు మా చేతుల్ని వెనక్కి విరిచి కట్టేసి, దేశాన్ని అమ్మేశారు. ఘనీ, అతడి ముఠానే దీనంతటికీ కారణం' అని వ్యాఖ్యానించారు. గతవారం కాబూల్ వీధుల్లో జరిగిన పరిణామాలు ఏవైనా కానివ్వండి.. ఇప్పుడు మాత్రం తాలిబన్లు అధికారం చేజిక్కించుకున్నారు. ఇప్పుడు అసలు ప్రశ్న. తాలిబన్లు అంటే ఎవరు? ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన దేశం 2 లక్షల కోట్ల డాలర్లకంటే ఎక్కువగా వెచ్చించి తాలిబన్లను ఓడించటానికి ప్రయత్నించింది. కానీ ఆ తాలిబన్లే ఇప్పుడు అధికారంలోకి రావడంతో అఫ్గాన్లు, వారి ఇరుగుపొరుగు దేశాల పౌరులు దీన్ని ఎలా అర్థం చేసుకోవాల్సి ఉంది? తాలిబన్లు ఒక ఏకీకృత శక్తి కాదు. పరస్పర విరుద్ధ ప్రయోజనాలున్న బృందాల మొరటైన సమీకృత శక్తి తాలిబన్లు. అఫ్గాన్ మతగురువుల ప్రాబల్యంతో దోహాలో రాజకీయ కార్యాలయానికి ప్రాతినిధ్యం వహిస్తున్న నాగరిక స్వభావం కలిగిన రాజకీయ విభాగానికి, క్షేత్ర స్థాయిలో పనిచేసే యుద్ధప్రభువులకు మధ్య గణనీయంగా వ్యత్యాసాలు ఉంటున్నాయి. ఈ తాలిబన్ శక్తుల్లో ఎవరిది పైచేయి అవుతుంది అనే అంశంపైనే అఫ్గాన్ల భవిష్యత్తు ఆధారపడి ఉంది. అందుకే మరింత మితవాద స్వభావం కలిగిన తాలిబన్ నేతలను గుర్తించి వారికి మద్దతునివ్వడం ఇప్పుడు చాలా అవసరం. ఇక్కడ మనకు ఒక శుభవార్త. అత్యంత తాజా సమాచారం ప్రకారం, తాలిబన్ సహ వ్యవస్థాపకుడు, రాజకీయ అధినేత ముల్లా అబ్దుల్ ఘని బరాదర్ అఫ్గానిస్తాన్ నూతన నాయకుడు కావచ్చని తెలుస్తోంది. తనకు తానుగా వాస్తవికవాదిగా, అనుభవశీలిగా, ఆలోచనాత్మకమైన నాయకుడిగా బరాదర్ తన స్థానాన్ని నిలబెట్టుకున్నారు. పైగా తన చుట్టూ ఉన్న తాలిబన్ గ్రూపులన్నింటిని ఐక్యంగా ఉంచే శక్తి ఈయనకుంది. పైగా అంతర్జాతీయ శక్తులతో సమర్థంగా చర్చించే సామర్థ్యమూ ఈయనకుంది. ఆగస్టు 17న బరాదర్ చాలా ఏళ్ల తర్వాత అఫ్గానిస్తాన్‌లో అడుగుపెట్టారు.పైగా, సమీకృత ఇస్లామిక్ ప్రభుత్వాన్ని రూపొందించాలని తాలిబన్ నేతలు ప్రతిజ్ఞ చేశారు కూడా. తాలిబన్ అధికార ప్రతినిధి సుహైల్ షహీన్ తాజా ప్రకటన ప్రకారం, అలాంటి ప్రభుత్వం తాలిబనేతర అఫ్గాన్‌లను కూడా తీసుకుంటుందని, వీరిలో అందరికీ సుపరిచితులు కూడా ఉండవచ్చు. అఫ్గాన్ మాజీ దేశాధ్యక్షుడు హమీద్ కర్జాయ్ కూడా ఈ ప్రముఖులలో ఒకరు కావచ్చు. శాంతియుతంగా అధికార మార్పిడికి ఈయన ఒక సమన్వయ మండలిని కూడా ఏర్పర్చారు. ప్రస్తుతం దోహాలో ఉన్న ఈ కౌన్సిల్ అఫ్గానిస్తాన్ జాతీయ పునర్వ్యవస్థీకరణపై అత్యున్నత మండలి చైర్మన్ అబ్దుల్లా అబ్దుల్లా, మాజీ ప్రధాని గుల్బుద్దీన్ హెక్మత్యార్‌తోపాటు తాలిబన్ నాయకత్వంతో భేటీ కానుంది.అయితే వాస్తవానికి తాలిబనేతర ప్రముఖులు కూడా భాగమై ఉండే ఈ తరహా ప్రభుత్వంలో చాలామంది తాలిబన్ రాడికల్ శక్తులకు తావు ఉండకపోవచ్చు. అంటే ఇలా అధికారంలో భాగం కాని ఈ తీవ్రవాద శక్తులు అల్ ఖయిదా లేదా ఇస్లామిక్ స్టేట్ వంటి ఉగ్రవాద గ్రూపులతో మళ్లీ జతకట్టే ప్రమాదం కూడా ఉంది. అంతకుమించిన ప్రమాదం ఏమిటంటే, అఫ్గానిస్తాన్ ఏకజాతి (పస్తూన్) ప్రాబల్య దేశంగా మారిపోవచ్చు కూడా. ఇది మళ్లీ దేశంలో అంతర్యుద్ధాన్ని ప్రేరేపించి తీరుతుంది. పైగా, సమీకృత ప్రభుత్వాన్ని స్థాపించాలంటే తాలిబన్లు సైన్యా న్ని, పోలీసు బలగాన్ని బలోపేతం చేయాల్సి ఉంటుంది. అంతకుమించి తక్కిన ప్రపంచంతో దౌత్య సంబంధాలు నెలకొల్పుకోవాల్సి ఉంది. రష్యా, చైనా దేశాలకే ప్రస్తుతం తాలిబన్లతో సత్వర సంబంధాలు నెలకొల్పుకునే అవకాశమున్నట్లు కనబడుతోంది. తాలిబన్‌లతో రష్యా అధికార పీఠం సత్సంబంధాలను నిర్వహిస్తోందని అఫ్గానిస్తాన్‌కి రష్యా అధ్యక్షుడి తరపున రాయబారి జమీర్ కుబులోవ్ చెబుతున్నారు. కాబట్టి అఫ్గాన్‌లో జరిగిన పరిణామాలు చూసి రష్యా కలవరపడటంలేదు. చైనా విదేశాంగమంత్రి వాంగ్ యీ ఇటీవలే రష్యా విదేశాంగ మంత్రి సెర్గీయ్ లవ్రోవ్‌తో ఫోన్‌లో మాట్లాడుతూ అఫ్గానిస్తాన్‌లో తమ రెండు దేశాల చట్టబద్ధమైన ప్రయోజనాలను పరిరక్షించుకోవాల్సి ఉందని చెప్పడం బహిర్గతమైంది. అక్కడి పరిస్థితిని బట్టి తమ రెండు దేశాలు పరస్పరం బలపర్చుకోవలసి ఉంటుందని కూడా వీరు అభిప్రాయపడ్డారు.అఫ్గానిస్తాన్ పొరుగున ఉన్న సెంట్రల్ ఆసియన్ దేశాలను కూడా తాలిబన్లు భాగస్వాములుగా చేసుకోవచ్చు. విస్తృతార్థంలో చూస్తే, మధ్య ఆసియా దేశాలు తాలిబన్ల నేతృత్వంలోని అఫ్గానిస్తాన్‌తో సహకారానికి అవకాశముందని ఆశాభావంతో చూస్తున్నాయి. పైగా అఫ్గానిస్తాన్ నుంచి మధ్య ఆసియా దేశాలకు కొత్త ప్రమాదాలు జరిగే అవకాశాన్ని అనుమతించబోమని బరాదర్ ప్రతిజ్ఞ చేశారు. పైగా మజర్ షరీఫ్, కాబూల్ గుండా ఉజ్బెకిస్తాన్ లోని టర్మిజ్ నుంచి పాకిస్తాన్‌లోని పెషావర్ వరకు కాబూల్ కారిడార్ నిర్మించాలంటూ ఉజ్బెకిస్తాన్ చేసిన ప్రతిపాదనను బరాదర్ స్వాగతించారు. అమెరికా వైదొలిగాక, అఫ్గాన్‌తో సహా మధ్యాసియా దేశాల మధ్య వాణిజ్య, మౌలిక వసతుల కల్పన మరింత పెరిగే అవకాశం కనబడుతోంది.అలాగే అమెరికా, దాని మిత్ర దేశాల విధానం పైన కూడా అఫ్గాన్ భవిష్యత్తు ఆధారపడి ఉంది. అఫ్గాన్‌లో అమెరికా ఘోర ఈవైఫల్యం, సైనిక బలగాల ఉపసంహరణ అంతర్జాతీయ స్థాయిలోనే అమెరికాను ఘోరంగా అవమానపర్చింది. అఫ్గానిస్తాన్ విధ్వంసంలో అది నిర్వహించిన పాత్ర రీత్యా, అఫ్గాన్ ప్రజల శ్రేయస్సుకు అమెరికా ఏమేరకు బాధ్యత వహిస్తుందన్నది కూడా ప్రశ్నే. సమీకృతపాలన, ఉగ్రవాద నిరోధంవైపుగా తాలిబన్లు ఏమేరకు తమ చిత్తశుద్ధిని ప్రదర్శించగలరని తాము వేచి చూస్తున్నామని జో బైడెన్ చెబుతున్నారు. అమెరికా, దాని మిత్రదేశాలు సాధారణ అఫ్గాన్ పౌరులకు చేయవలసిన సహాయం ఎంతగానో ఉంది. అలాగే అఫ్గాన్ పొరుగుదేశాలు, రష్యా కూడా అఫ్గాన్ పునర్నిర్మాణంలో పాలు పంచుకోవలసి ఉంది. చైనా, రష్యా, మధ్యాసియా దేశాలు ఇలా ఆసక్తి కలిగిన అన్ని భాగస్వామ్య పక్షాలు కలిసి అఫ్గాన్‌పై ప్రత్యేక అంతర్జాతీయ సదస్సును ఏర్పర్చాలి. ఐక్యరాజ్య సమితి నేతృత్వంలో సహాయ మందించే దేశాలు కూడా ఒక్కటవ్వాలి. అలాగే ఐరాస, వివిధ అభివృద్ధి బ్యాంకులు కలిసి అఫ్గాన్ పునర్నిర్మాణం కోసం ప్రత్యేక నిధిని ఏర్పర్చాలి. మధ్యాసియా దేశాలను తీవ్రంగా ప్రభావితం చేయగల రష్యా, అఫ్గానిస్తాన్ పునర్నిర్మాణంలో కీలకపాత్ర పోషించగలదు. రష్యాతో సంబంధ బాంధవ్యాలతో పాశ్చాత్య ప్రపంచం కూడా ఈ మొత్తం ప్రక్రియను మెరుగుపర్చవచ్చు.

# నేలరాలిన అక్షర యోధుడు జర్నలిస్టు లక్ష్మణ్ కు చేవెళ్ళలో ఘన నివాళి

**మంచి పాత్రికేయుడిని, అంబేడ్కర్ వాదిని కోల్పోయాం**
**లక్ష్మణ్ అక్షర శక్తే కాదు ప్రజాశక్తి అని కొనియాడిన ప్రముఖులు**
**ఆయన మరణం పాత్రికేయలోకానికి తీరని లోటు**
**దిగ్భ్రాంతి ని వ్యక్తం చేసిన జర్నలిస్టులు, నాయకులు**



రంగారెడ్డి జిల్లా, ఆగష్టు 21, ప్రజాపాలన ప్రతినిధి: కరోన మహమ్మరితో పోరాడుతూ నేల రాలిన మొయినాబాద్ సీనియర్ జర్నలిస్టు బహుజన బిడ్డ, గొప్ప అంబేద్కరిస్టు మాసగల్ల లక్ష్మణ్ , కు చేవెళ్ళ పాత్రికేయులు, నాయకులు ఘనంగా నివాళులర్పించారు. చేవెళ్ళ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బేగరి గోపాల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అంతకు ముందు చేవెళ్ళ మండల కేంద్రం మీదుగా వెళుతున్న జర్నలిస్ట్ లక్ష్మణ్ గారి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండల కేంద్రంలో పలు కూడళ్లలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు తెలిపారు. లక్ష్మణ్ ఓ జర్నలిస్ట్ గానే కాకుండా సామాజిక దృక్పథంతో అంబేడ్కర్ ఆశయాలతో ముందుకు సాగుతూ ఎందరికో ఆదర్శంగా నిలిచారని వక్తలు కొనియాడారు. తాను భౌతికంగా దూరమైన ఆయన ఆశయాలు మాత్రం ఎందరిలోనో మొలకెత్తించారని పేర్కొన్నారు. ఆయన మరణం జర్నలిస్ట్ లోకానికి తీరని లోటని ఆవేదన వ్యక్తంచేశారు. వారి కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకోవాలని వారు కోరారు. మంచి పాత్రికేయులు గొప్ప అంబేడ్కర్ వాది, కల్మషం లేని వ్యక్తి ని కోల్పోయామని వారు అన్నారు. జర్నలిస్టు లక్ష్మణ్ ఓ అక్షర శక్తే కాదని ప్రజాశక్తి అని వక్తలు అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ళ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సున్నపు వసంతం, సీనియర్ జర్నలిస్ట్ కడమంచి నారాయణ దాస్, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు యాలాల మహేశ్వర్ రెడ్డి, జర్నలిస్టులు బేగరి గోపాల్, కడమంచి ఆనంద్, రాకేష్, రాజశేకర్ రెడ్డి, ప్రవీణ్, రమేష్, పడాల శ్రీనివాస్, మహేష్,తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## ఘనంగా గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం..



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,జూలూరుపాడు మండలం ఆగస్ట్ 21 ప్రజా పాలన ప్రతినిధి :జూలూరుపాడు మండలం గుండెపూడి గ్రామంలో గత మూడు రోజులుగా గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ట మహోత్సవ పూజా కార్యక్రమాలు నిర్వహించారు అందులో భాగంగా నాభిశిల(బొడ్రాయి), శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి, పోతురాజు గ్రామ దేవతల విగ్రహాలను ప్రతిష్ట కార్యక్రమం వేదపండితుల మంత్రోచ్ఛారణ నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో గ్రామంలోని మహిళలు చిన్నాపెద్ద అనే తారతమ్యం లేకుండా పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముత్యాలమ్మ గుడి సమీపంలో ఏర్పాటు చేసిన యోగ శాలలో మహిళలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో వైరా శాసనసభ్యులు లావుడియా రాములునాయక్ పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు..

## "రాష్ట్ర వ్యాప్తంగా దళిత బంధు అమలు చేయాలి"



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 21(ప్రజాపాలన) : "రాష్ట్ర వ్యాప్తంగా దళిత బంధు పథకం అమలు చేయాలని", ఈ నెల 24న "జిల్లా కేంద్రంలోని లుంబిని దీక్ష భూమిలో" జరిగే జిల్లా సదస్సును జయప్రదం చేయాలని కోరారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కుల వివక్ష పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన దళిత బంధు పథకం ను రాష్ట్రంలో ఉన్న 17 లక్షల కుటుంబాలకు ఏక కాలం గా లబ్ధిదారులుగా గుర్తించాలని, లక్షల దళిత కుటుంబాలు సామాజికంగా,ఆర్థికంగా, ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కావున ఏక కాలంలో దళిత బంధు పథకం కు లబ్ధిదారుల ఎంపిక చేపట్టాలని డిమాండ్ చేశారు. కులం తరాల వివాహం జంటల పారితోషకం రూ 2 లక్షల 50 వేలు లబ్ధిదారులకు ఇవ్వడంలో ప్రభుత్వం గత ఏడాది కాలం నుండి పెండింగ్ లో ఉంచిందని అన్నారు. తక్షణమే వాటిని విడుదల చేయాలన్నారు. ఎస్సీ కార్పొరేషన్ రుణాల ఎంపీక జరపాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ నాయకులు విజయ్, సాగర్, వినోద్, మిలింద్ కుమార్, గోవింద్, సుధాకర్, గౌతమ్, కిషోర్,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు గురించి జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ శ్రీ లింగాల కమల్ రాజు కిఆర్య వైశ్యుల వినతిపత్రం



మధిర ఆగష్టు 21, ప్రజాపాలన ప్రతినిధి:ఆర్యవైశ్యుల లో ఉన్నటువంటి బీద, పేద వారి కోసం ప్రభుత్వం గత ఎన్నికలలో 1000 కోట్ల రూపాయలతో కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. కానీ ఇంతవరకూ అది అమలులోకి నోచుకోలేదు .కాబట్టి ,అతి త్వరగా కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆర్యవైశ్యుల లోని అట్టడుగు వర్గాల వారిని ఆదుకోవాలని ,ఆ విధంగా ప్రభుత్వానికి మా తరపున సహకరించాలని జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ లింగాల కమల్ రాజు కోరడమైనది .ఈ కార్యక్రమంలో వివిధ ఆర్య వైశ్య సంఘాలు మరియు ఆర్యవైశ్య కార్పొరేషన్ పోరాట సమితి చైర్మన్ ఇరుకుల్ల సురేష్ , జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు ఇరుకుల్ల లక్ష్మీ నరసింహారావు , పల్లపోతు ప్రసాద రావు ,పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పబ్బతి రామ బ్రహ్మం , వాసవి క్లబ్స్ మధిర అధ్యక్షులు నందిగామ పురుషోత్తం , చల్లా సత్యనారాయణ గారు, వందనపు శ్రీనివాసరావు గారు, పల్లపోతు వెంకటేశ్వరరావు కనుమూరు , సముద్రాల ఉపేంద్ర , యర్రా లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణలో వైఎస్సార్ పార్టీని బలోపేతం చేస్తాం



ఇబ్రహీంపట్నం, ఆగష్టు 21, ప్రజాపాలన ప్రతినిధి: వైయస్సార్ తెలంగాణ పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి వైయస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాదగోని జంగయ్యగౌడ్.మంచాల మండలం లోయపల్లి గ్రామంలో వైయస్సార్ తెలంగాణ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాదగోని జంగయ్యగౌడ్ మాట్లాడుతు మన పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం నేను ఉన్నాను మీకు అండగా నిల పెడతాను అంటూ ఒక వీర వనితల ఒక డైనమిక్ నాయకురాలిగా ముందు అడుగు వేసి తెలంగాణ రాష్ట్రంలో పార్టీ ఏర్పాటు చేస్తాను అని మాట ఇచ్చినప్పట్టి నుండి నేటివరకు తెలంగాణ రాష్ట్ర ప్రజలలో మమేకం అయ్యి ప్రజలకు ఎక్కడ సమస్యలు ఎదురు అయ్యిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పై ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న నాయకురాలు వైయస్ షర్మిల అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మొట్ట మొదటి సారిగా ఒక మహిళ నేత గా పార్టీనిస్థాపించిన వైయస్ షర్మిల గారు తెలంగాణ రాష్ట్రంలో చరిత్ర సృష్టించటం కాయం అన్నారు వైయస్ షర్మిల నాయకత్వం తెలంగాణ పార్టీలో పని చేసే ప్రతి కార్యకర్తకు ప్రతి నాయకుడికి రాబోయే రోజుల్లో మంచి భవిష్యత్తు ఉంటుంది అన్నారు ప్రతి నాయకుడు ప్రతి కార్యకర్త ప్రజలతో మమేకం అయ్యి ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ వైయస్సార్ తెలంగాణ పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు ఒక సైనికుడిలా పని చేయాలి అని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలోవైయస్సార్ తెలంగాణ పార్టీ మంచాల మండలం నాయకుడు నేనవత్ శ్రీనివాస్ నాయక్ సీనియర్ నాయకులు యండి వాహిద్ బనవత్ సుధాకర్ నాయక్ లోయపల్లి గ్రామ నాయకులు బూడిద మహేందర్ కర్నాటి ముఖేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గీతామందిరంలో రక్షాబంధన్ కార్యక్రమం



మధిర ఆగష్టు 21, ప్రజాపాలన ప్రతినిధి: ఆదివారము నాడు రాఖీ పౌర్ణమి సందర్భంగా మధిర పట్టణంలో cherukumalli వారి వీధిలో ఉన్న శ్రీ వేణుగోపాలస్వామి గీతా మందిరం నందు ఉదయం ఏడు గంటలకు రక్షాబంధన కార్యక్రమం ఏర్పాటు చేయబడినది కావున భక్తులందరూ దేవాలయమునకు విచ్చేసి కృష్ణభగవానుని దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు అందుకొని రక్షాబంధనం ను స్వీకరించి తీర్థప్రసాదాలు స్వీకరించ గలరని మనవి

## ఉత్తమ తహశీల్దార్ గాఅవార్డు అందుకున్న సైదులు ను సన్మానించిన డీసీసీబీ వైస్ చైర్మన్ దొండపాటి



మధిర, ఆగష్టు 21, ప్రజాపాలన ప్రతినిధి:జిల్లాలో ఉత్తమ తహశీల్దార్ గా జిల్లా కలెక్టర్ నుండి అవార్డ్అందుకున్న సైదులును డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, ఖమ్మంపాడు గ్రామశాఖ అధ్యక్షులు పీడికిటి సాంబశివరావు, నాయకులు పుచ్చకాయల సీతారామయ్య,నూకవరపు అప్పారావు లు శాలువా కప్పి సత్కరించిమెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా దొండపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మండలంలో తహశీల్దార్ సైదులు గారి సేవలు ఎనలేనివని, జాప్యం లేకుండా పనులు చేయించడంలో సైదులు గారు ముందుంటారని కొనియాడారు.

## అన్నదాన కార్యక్రమం



మధిర ఆగష్టు 21, ప్రజాపాలన ప్రతినిధి: శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం బంజారా కాలనీ మధిర అన్నదానం దాత కటకం రామకృష్ణారావు ధర్మపత్ని శైలజ గార్ల ఆర్థిక సాయం తో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని దేవాలయ అధ్యక్షుడు గొండేల ముత్తయ్య ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కటకం నరసింహారావు ఆవుల శ్రీనివాసరావు తాళ్లూరి కృష్ణ సూరి పాల్గొన్నారు.

## ఉద్యోగ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలి

**పిడిఎస్ యు, పీవైఎల్, సంఘాల పిలుపు**
**ఈ నెల 24న ప్రగతి భవన్ ముట్టడి**




ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 21(ప్రజాపాలన) : ఉద్యోగ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని, కార్పొరేట్ విద్యా సంస్థలను రద్దు చేయాలని,డిమాండ్ చేస్తూ, ఈ నెల 24న ఛలో ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమం విజయవంతం చేయాలని పి.డి.ఎస్.యు అధ్యక్ష కార్యదర్శులు దుర్గా శ్రీనివాస్, జగజంపుల తిరుపతి, లు డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని జన కపూర్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్, తిరుపతి, లు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఎన్నికల సమయంలో రాష్ట్రంలో లక్షా 7 వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, వాటిని యుద్ధ ప్రాతిపదికన భర్తీ చేస్తామని హామీ ఇచ్చి, నేటికీ 50వేల ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేదన్నారు. అవి కాస్తా పెరిగి లక్ష 91 వేల కు పెరిగాయని అన్నారు. దీంతో కేసీఆర్ మాటలు ఉత్తర కుమార ప్రగల్భా లేనని మనకు స్పష్టంగా అర్థమవుతుందని అన్నారు. రాష్ట్రంలో ఏ చిన్న ఎన్నికలు వచ్చిన ఖాళీలు భర్తీ ఇస్తామని, అధికారులు లెక్కలు ఇవ్వాలని, ఆదేశిస్తూ డ్రామా లాడుతూ, ప్రజలను, నిరుద్యోగులను, మోసం చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, గద్దె నెక్కి,పైగా ఉచిత సలహాలు ఇస్తూ, నిరుద్యోగులు రోడ్ల పక్కన పకోడీలు అమ్ముకోవాలని, వారిని మేము ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని, రాష్ట్ర ప్రభుత్వ మేమో హమాలి చేసుకోవాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇలా నిరుద్యోగులను హేళనగా మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చదువుకున్న నిరుద్యోగులు కెసిఆర్ కు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో మన ఉద్యోగాలపై మలిదశ ఉద్యమం తప్పదన్నారు. పి డి ఎస్ యు, పి ఎల్ వై, విద్యార్థి యువజన సంఘాలు, నిరుద్యోగం పై నిరంతరం పోరాటం చేస్తామని, కావున ఈనెల 24 న చలో ప్రగతి భవన్ ముట్టడికి పిలుపునిస్తున్నామని, కొమురం భీం జిల్లా నుండి అధిక సంఖ్యలో విద్యార్థులు, యువకులు, నిరుద్యోగులు, తరలి రావాలని కోరారు. ఈ సమావేశంలో పి.డి.ఎస్.యు, జిల్లా ఉపాధ్యక్షులు లెనిన్, సహాయ కార్యదర్శి బౌరే కళ్యాణ్, నాయకులు రమేష్,దినేష్, ప్రదీప్లు తదితరులు పాల్గొన్నారు.

## 50వేల రూపాయల విలువైన నిషేదిత పొగాకు ఉత్పత్తులను పట్టుకున్న టాస్క్‌ఫోర్సు పోలిసులు



మందమర్రి ఆగష్టు 21, ప్రజాపాలన ప్రతినిధి:మంచిర్యాల జిల్లా మందమర్రి పోలిస్ స్టేషన్ పరిదిలో నిషేదిత పొగాకు ఉత్పత్తులు అమ్ముతున్నారన్న పక్కాసమాచారంతో తనిఖీలు నిర్వహించి50వేల రూపాయల నిషేదిత పొగాకు ఉత్పత్తులు పట్టుకున్నట్లుగా పోలీసులు తెలిపారు. వివరాలు ఈ విదంగా ఉన్నాయి. మందమర్రి మార్కెట్ కు చెందిన మనియార్ గణేష్ అనే వ్యాపారి తన కిరాణా షాపులో నిషేదిత పొగాకు ఉత్పత్తులు అమ్ముతున్నాడన్న సమాచారంతో టాస్క్‌ఫోర్సు పోలిసులు రామగుండం కమీషనర్ ఆఫ్ పోలీస్ ఎస్ చంద్రశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకుటాస్క్‌ఫోర్సు సిఐ ఎ మహేందర్ ఆద్వర్యంలో టాస్క్‌ఫోర్సు సిబ్బంది తనిఖీలు నిర్వహించి 50వేల రూపాయల విలువైన నిషేదిత ఉత్పత్తులను పట్టుకున్నట్లుగా తెలిపారు. తదుపరి విచారణ కొరకు మందమర్రి పోలీసులకు నిందితుడిని అప్పగించినట్లు తెలిపారు. ఈ తనఖీలలో సిబ్బంది ఓంకార్, రాకేష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కరోనాతో మృతి చెందిన సింగరేణి కార్మికునికి కుటుంబానికి 15లక్షల రూపాయల చెక్కు అందించిన మందమర్రి జియం చింతల శ్రీనివాస్



మందమర్రి ఆగష్టు 21, ప్రజాపాలన ప్రతినిధి: ఇటీవల కరోనాతో మృతిచెందిన సింగరేణి కార్మికుడు గోవిందరావు కుటుంబానికి సింగరేణి మందమర్రి ఏరియా జియం చింతల శ్రీనివాస్ 15 లక్షల రూపాయల చెక్కును శనివారం అందజేసారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మట్లాడుతూ కరోనా తో మృతిచెందిన గోవిందరావు మందమర్రి కళ్యాణి డిస్పెన్సరీ లో స్వీపర్ గా పనిచేస్తూ కరోనాతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి సింగరేణి యాజమాన్యం ప్రకటించిన విదంగా 15లక్షల రూపాయల చెక్కును అందజేయడం జరిగిందని అన్నారు. కరోనా మహమ్మరి చాలా మంది సింగరేణి కార్మికులను బలి తీసుకున్నదని ఇది చాలా భాదాకరమైన విషయమని ఆయన అన్నారు. కుటుంబాన్ని ఆదుకోవాలన్న ఆశయంలో సి అండ్ ఎం డి ఎన్ శ్రీధర్ 15 లక్షలు అందజేయడం భాదితులను ఆదుకోవడమే నని అన్నారు. కార్మికులందరూ తప్పకుండా మాస్కు, డిస్టెన్స్ పాటిస్తూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంగటూ తమ కుటుంబానికి బరోసానిస్తూ సింగరేణి కంపెనీని కాపాడుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ వైస్ ప్రసిడెంట్ మేడిపల్లి సంపత్, పర్సనల్ మేనేజర్ ఎస్ వరప్రసాద్, ఇంచార్జి డివై సిఎంఒ డాక్టర్మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం



ఇబ్రహీంపట్నం, ఆగష్టు 21 ప్రజాపాలన ప్రతినిధి.:ఇబ్రహీంపట్నం మండలం దండుమైలారం గ్రామంలో లిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం చేయడమైనది. కార్డియాలజీ జైన కాలేజీ ఎముకలకు సంబంధించి వ్యాధులు పిల్లలకు ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు మందులు అందజేశారు. రవణమౌని జంగయ్య మాట్లాడుతూ మా గ్రామంలో శిబిరం ఏర్పాటు చేసినందుకు నిమ్స్ హాస్పటల్ యజమానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు . గ్రామంలో ఉన్న ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అర్ష వర్ధన్ రెడ్డి,బాషా,మంగ వెంకటేష్, మంగ అహిలేష్, డా. రా మరాజు, డా. విశ్వ నాద్, డా. తేజ్, డా. నిరాక్ పాల్గొన్నారు.

## భాగ్యమ్మకు నివాళులర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్



మధిర ఆగష్టు 21, ప్రజాపాలన ప్రతినిధి: మధిర మండలం దెందుకూరు గ్రామంలో నన్నే బోయిన గంగ రాజు యాదవ్ అమ్మ భాగ్యమ్మ గారి దశదిన కర్మ కు హాజరై నివాళులర్పిస్తున్న మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు దెందుకూరు సొసైటీ చైర్మన్ కోట వెంకట కృష్ణ మండల ఎస్సి సెల్ అధ్యక్షులు దా రా బాలరాజు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు

# అత్యవసర సమస్యలను ముందుగా పరిష్కరిస్తాం



**నర్సాపూర్ గ్రామ మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం**

**నీటి ట్యాంక్ సామర్థ్యం తక్కువగా ఉండడంతో ఓవర్ ఫ్లోతో తాగునీరు వృధా, కలుషితం**

**అభివృద్ధికి నోచుకోని ధర్మాపూర్ గ్రామం**

**ధర్మాపూర్ గ్రామ సమస్యల చిట్టాను గ్రామస్థుడు మహిపాల్ రెడ్డి వివరించారు**

**వర్షం పడినప్పుడు వరద ముప్పుతో ధర్మాపూర్ గ్రామ ప్రజల అవస్థలు వర్ణనాతీతం**

**ధారూర్ మండలంలోని నర్సాపూర్, ధర్మాపూర్ గ్రామాలలో "మీతో నేను" కార్యక్రమంలో**

**వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**

వికారాబాద్ బ్యూరో 21 ఆగస్ట్ ప్రజాపాలన :క్షేత్ర స్థాయిలో వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పర్యటించడంతో సమస్యల పుట్టలు బయటపడుతున్నాయి. గతంలో ఏ ఎమ్మెల్యే కూడా తిరగని తండాలలో, అభివృద్ధిలో నిర్లక్ష్యానికి గురైన గ్రామాలలో ప్రస్తుత ఎమ్మెల్యే కాలుకు చక్రాలు కట్టుకున్న మాదిరిగా తిరిగి అపరిష్కృత సమస్యల పుట్టను కదిలిస్తున్నాడు. ఎమ్మెల్యే ఊరూరు తిరగకపోతే గ్రామాలలోని సమస్యలు తెలిసేవి కావు. ఇప్పటి వరకు మీతో నేను కార్యక్రమంలో భాగంగా తిరిగిన గ్రామాలలో ప్రధాన అత్యంత ఆవశ్యకత సమస్యలే పునరావృతమవుతున్నాయి. గతంలో అనుబంధంగా ఉన్న గ్రామాలు, ప్రస్తుతం జిపీలుగా మారినా అభివృద్ధిలో మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్న చందంగా సమస్యలు ఉన్నాయి. అభివృద్ధిలో ఆమడ దూరంలోనే ఉన్నాయి. శనివారం వికారాబాద్ నియోజక పరిధిలో గల ధారూర్ మండలానికి చెందిన గ్రామాలు నర్సాపూర్, ధర్మాపూర్ గ్రామాల్లో ధారూర్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోన్నం వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సర్పంచులు కుర్వ చంద్రయ్య, బోడ అనిల్ ల సమక్షంలో గల్లీ గల్లీ తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జడ్పిటిసి సుజాత వేణుగోపాల్ రెడ్డి, ఎంపిపి విజయలక్ష్మి హనుమంత్ రెడ్డి, వైస్ ఎంపిపి విజయ్ నాయక్, ఎంపీడీఓ, ఎంపిఓ, ఎంఆర్ఓ మండల సర్పంచులతో కలిసి పర్యటించారు.

లి నర్సాపూర్ గ్రామ పర్యటనలో...

సైడ్ డ్రైనేజీల నిర్మాణం చేయాల్సిన ఆవశ్యకత ఉంది. జిపి, అంగన్ వాడీలకు స్వంత భవనాలు లేవు. పశువులను మేపడానికి ఊరి నుండి దారి లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఊరిలోని పాత విద్యుత్ స్థంభాలను తొలగించి కొత్తవి ఏర్పాటు చేయాలని నర్సాపూర్ గ్రామ ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. కొత్తగా నిర్మించుకున్న ఇండ్లకు విద్యుత్ సరఫరా లేదు. మిషన్ భగీరథ గ్రిడ్ సమస్యలు వర్ణనాతీతం. మిషన్ భగీరథ నీటి ట్యాంక్ సామర్థ్యం తక్కువగా ఉండడంతో తాగు నీరు వృధా అవడంతో పాటు కలుషితం అవుతున్నాయని ప్రజలు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. ఫార్మేషన్ రోడ్డు నిర్మాణాన్ని చేపడితే పశువుల గ్రాసం కొరత తీరుతుంది.

లి ధర్మాపూర్ గ్రామ పర్యటనలో..

ధర్మాపూర్ గ్రామం పేరు మహోన్నతమైనది. కానీ, పేరు గొప్ప ఊరు దిబ్బ చందంగా కనిపిస్తుంది. వర్షాకాలం వస్తే మాత్రం భయం గుప్పిట్లో గ్రామ ప్రజలు బతకాల్సి వస్తుంది. వర్షం రాకుంటేనే బాగుంటుందని మొక్కే వారు ఎక్కువ. గతంలో మున్నూరుసోమారం గ్రామానికి అనుబంధంగా ఉండడమే పెద్ద శాపంగా మారింది. ధర్మాపూర్ గ్రామం అభివృద్ధిలో ఆమడ దూరంలో నిలిచి చరిత్ర సృష్టిస్తుంది. ఏ గల్లీ చూసినా ముక్కు పుటాలను కదిలించలేని దుర్వాసన వెదజల్లుతున్న మురికి నీరు. మురికి నీటి ప్రవాహానికి సైడ్ డ్రైనేజీల నిర్మాణమే లేదు. మురికి నీరు ఇండ్ల ముందు నీటి కుంటలను తలపిస్తున్నాయి. గ్రామాంతర్గత రోడ్ల పరిస్థితులు ఎంత తక్కువగా మాట్లాడుకుంటే అంత మంచిది. ఎందుకంటే ఉన్న సిసి రోడ్లను మిషన్ భగీరథ శాఖ తవ్వి పాడు చేస్తే, తవ్విన సిసి రోడ్లపై మట్టి పోసి నరకయాతన చేశారు. వర్షం వచ్చినప్పుడు మాత్రం పీలారం గ్రామం నుండి వచ్చే వరద ముప్పుతో కంటి మీద కునుకులేని రాత్రులు గడపాల్సి వస్తుందని ధర్మాపూర్ గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. విద్యుత్ కేబుల్ ను కొత్తది వేస్తే విద్యుత్ సమస్యలు పరిష్కారమవుతాయని గ్రామస్థుడు మహిపాల్ రెడ్డి ఎమ్మెల్యేకు వివరించారు. వేలాడుతున్న విద్యుత్ వైర్లను సరి చేయాలి. వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పర్యటన తోనైనా ధర్మాపూర్ గ్రామ ప్రజల తలరాత మారుతుందని ఆశిద్దాం.

## మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా ముద్ద దీప, వైస్ చైర్మన్ గా మేక చంద్రశేఖర్ రెడ్డి



వికారాబాద్ బ్యూరో 21 ఆగస్ట్ ప్రజాపాలన :వికారాబాద్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా ముద్ద దీప, వైస్ చైర్మన్ గా మేక చంద్రశేఖర్ రెడ్డి, కమిటీ సభ్యులను నియమిస్తున్నట్లు శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం జిఓ జారీ చేసింది. మార్కెట్ కమిటీ సభ్యులుగా గౌండ్ల బాలరాజ్, బసిరెడ్డి సోమిరెడ్డి, కావలి రాజేందర్, జి.లక్ష్మయ్య, యమ్.పాండు నాయక్, హలీమా బేగం, బీరంపల్లి విజయ్ కుమార్, హున్నాబాద్ రవీందర్ లను నియమించింది. వీరితో పాటు శివారెడ్డిపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్, వికారాబాద్ జిల్లా మార్కెటింగ్ శాఖ డైరెక్టర్, వికారాబాద్ మున్సిపల్ చైర్మన్ ల ను నియమించింది. కొత్తగా ప్రకటించిన మార్కెట్ కమిటీ పాలకవర్గం పదవీకాలం ఏడాదిపాటు ఉండనుంది. రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కార్యదర్శి ఎం.రఘునందన్ రావు ఉత్తర్వులు జారీ చేశారు.


# ప్రజాపాలన

**జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.**

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| జి.వి. శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| సిహెచ్.ఆంజనేయులు | పరిగి | 966410714 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492417684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| ఓవి.దుర్గారావు | భద్రాద్రి కొత్తగూడెం | 9581872881 |
| జె.రాంబాబు | అశ్వరరావుపేట | 9505678245 |
| బి.శ్రీకాంత్ | భద్రాచలం | 9398430470 |
| సి.సుధీర్‌కుమార్ | సుజాతనగర్ | 9701992529 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేదు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కె.సత్యం | పటాన్‌చెరు | 9866500289 |


## జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజుని మర్యాదపూర్వకంగా కలిసిన బోనకల్ మండల రేషన్ డీలర్లు



బోనకల్లు ఆగష్టు 21, ప్రజాపాలన ప్రతినిధి:ఖమ్మం జిల్లా పరిషత్ భవనంలో ఈరోజు బోనకల్ మండల రేషన్ డీలర్లు మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు సానుకూలంగా స్పందించిన %గా% చైర్మన్ కమలరాజు సమస్యల పరిష్కారానికి తనవంతు కృశి చేస్తానని చెప్పారు ఏదయినా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు తదనంతరం రేషన్ డీలర్లు కమల్ రాజ్ ని సన్మానించారు ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల జాయింట్ సెక్రెటరీ బోనకల్ మండల గౌరవ అధ్యక్షుడు సుంకర రామారావు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు బంధం అచ్చయ్య బోనకల్ మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు తోట లింగయ్య సెక్రెటరీ తన్నీరు నర్మద బోనకల్ రేషన్ డీలర్ సైదా నాయక్ తూటికుంట్ల డీలర్ గోపి ఆలపాడు రేషన్ డీలర్ సత్తార్ మియా ముష్టికుంట్ల రేషన్ డీలర్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

## సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన



బోనకల్లు ప్రజా పాలన ప్రతినిధి 21 : బోనకల్ మండల కేంద్రంలో సర్పంచ్ భూక్యా సైదా నాయక్ ఆధ్వర్యంలో గ్రామంలో అంగన్వాడి ఆశా కార్యకర్తలు గ్రామ దీపికలు పంచాయతీ సిబ్బంది అంతా బృందాలుగా ఏర్పడి గ్రామంలోని సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించడం జరిగింది. గ్రామంలోని పాత టైర్లలో గాని కూలర్ల లో కొబ్బరి బోండాలలో తదితర సామాగ్రి లో నీరు నిల్వ ఉండకుండా ప్రజలందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సైదా నాయక్ మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎవరి ఇళ్లలోని వారు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. అదేవిధంగా డెంగ్యూ మలేరియా తదితర వ్యాధులు వచ్చే ప్రమాదం ఉన్నందున గ్రామంలో కరపత్రాలు ముద్రించి గ్రామంలోని ఇళ్లకు అందించడం జరిగింది. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం లో ప్రజలందరి బాధ్యత కూడా ఉన్నదని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సైదా నాయక్, ఉప సర్పంచ్ యార్లగడ్డ రాఘవ, పంచాయతీ కార్యదర్శి కిరణ్ మరియు పంచాయతీ పాలకవర్గ సభ్యులు ఏఎన్ఎం సరస్వతి, అంగన్వాడీ టీచర్ రమాదేవి,శిరీష, నాగమణి, ఆశా కార్యకర్తలు లీలావతి, దుర్గ , తులసి, విజయ మరియు గ్రామ దీపికలు పద్మ, శ్రావణి పంచాయతీ సిబ్బంది నాగరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.





## సీనియర్ సిటిజన్స్ డే పురస్కరించుకొని న్యాయ చైతన్య సదస్సు

మధిర, ఆగష్టు 21, ప్రజాపాలన ప్రతినిధి:మండల న్యాయ సేవా అధికార సంస్థ మధిర వారి అధ్వర్యంలో మధిర కోర్టు జడ్జి ధీరజ్ , శ్రీకాంత్ గారి ఆదేశాల మేరకు మండల పరిధిలోని రాయపట్నం గ్రామంలో అంగనవాడి కేంద్రంలో సీనియర్ సిటిజన్ డే పురస్కరించుకొని న్యాయ చైతన్య సదస్సును లాయర్లు జింకల రమేష్ ,మేడిపల్లి సతీష్ నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న కొత్త చట్టాల ప్రకారం వయోవృద్ధుల యొక్క ఆలనాపాలనా కొడుకు లతో పాటుగా కూతుర్లు కూడా బాధ్యత వహించాలని అలా చేయలేని పక్షంలో వృద్ధులు వారి పిల్లలకు ఏమైనా ఆస్తిపాస్తులు పంపి పెట్టిన యెడల ఆస్తులను వెనకకు తీసుకునే టటువంటి వీలు ఉంటుందని తెలియజేశారు. మేడిపల్లి సతీష్ మాట్లాడుతూ ప్రాంసరీ నోట్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. అదేవిధంగా డ్వాక్రా మహిళల బ్యాంకు నుండి రుణాలు తీసుకుని తిరిగి చెల్లించకుండా ఉండడంవల్ల జరిగే ఇబ్బందుల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ సభ్యులు సూర్యనారాయణ ,సి సి భారతి, ప్యారా లీగల్ సెల్ సభ్యులు సుజాత, గ్రామ దీపికలు వీరారావ్ ,సీనియర్ సిటిజన్స్ ,డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ లక్ష్మణ్ ఘన నివాళి



ఇబ్రహీంపట్నం, ఆగష్టు 21, ప్రజాపాలన ప్రతినిధి: మొయినాబాద్ వార్త రిపోర్టర్ మాసగల్ల లక్ష్మణ్ కరోనా సోకి నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈనెల 20న మరణించినారు. తన ఆత్మకు శాంతి చేకూరాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పలు జర్నలిస్టు సంఘాలు అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ సంఘాల నాయకులు మాట్లాడుతూ కరోన కాకుండా ఏటువంటి జబ్బు సోకిన వారికి ప్రభుత్వ పరంగా కార్పొరేట్ వైద్యం అందించాలని అదే కాకుండా విధి నిర్వహణలో మరణించిన ప్రతి జర్నలిస్టు కుటుంబానికి 15 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం %బఝు% అధ్యక్షుడు సురమోని సత్యనారాయణ. %వఎఙబ% జిల్లా ప్రధాన కార్యదర్శి చెరుకూరి రాజు, %బఝు% జిల్లా జాయింట్ సెక్రటరీ డి హరికృష్ణ, మహేందర్, భరత్,మల్లేష్,భూపాల్ రెడ్డి, సుదర్శన్, కుమార్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## సేవే మార్గం బూడిద రామిరెడ్డి



ఇబ్రహీంపట్నం,ఆగష్టు 21, ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం మండలంలోని ఉప్పరిగూడ గ్రామంలో సర్పంచ్ బూడిద రామ్ రెడ్డి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం ఎంపీపీ క్రుపేష్ హాజరైనారు గ్రామ సభలో పలు అంశాలపై చర్చించుకోవడం జరిగింది ఎంపీపీ మరియు సర్పంచ్ మాట్లాడుతూ తడి చెత్త పొడి చెత్త వేరు గా వేయాలని మరియు 57 ఏళ్లు నిండిన అర్హులైన వృద్ధులు అందరూ మీసేవ సెంటర్ కి వెళ్లి ఆసరా పింఛన్ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు సర్పంచ్ కోరిక మేరకు ఎంపీపీ మండల పరిషత్ నిధుల మూడు లక్షల వ్యయంతో అంగన్వాడి భవనాని పూర్తి చేయుటకు నిధులను మంజూరు చేశారు.అనంతరం బూడిద రామ్ రెడ్డి పౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన గ్రామపంచాయతీ సిబ్బంది గా విధులు నిర్వహించి రిటైర్ అయిన నల్లోల బాలమ్మ దశదిన కర్మ కు గాను వారి కుమారుడైన గ్రామ పంచాయతీ సిబ్బంది గా పనిచేస్తున్న నల్లోల జంగయ్య కు ఐదు వేల రూపాయల నగదు ఒక క్వింటాలు బియ్యము సర్పంచ్ బూడిద రామ్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరసింహారెడ్డి, వార్డు సభ్యులు జగన్మోహన్ రెడ్డి, జితేందర్ రెడ్డి, పద్మమ్మ, శ్రీ వేణి, శశిరేఖ, మరియు కోఆప్షన్ సభ్యులు గోపాల్ సురేందర్ రెడ్డి, కార్యదర్శి రిషిక నేత, ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్ ఆయా మహిళా సంఘం బుక్ కీపర్ లు గ్రామ ప్రజలు మహిళా సంఘాలు పాల్గొన్నారు.

# బిసి రాజ్యాధికారానికి సామాజిక తత్వవేత్త బి.ఎస్.రాములు పిలుపు

## 23 ఆగస్టు ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని సందేహ నివృత్తి కోసం......



- బి ఎస్ రాములు

సెల్: 8331966987

ఒక మాట ! మీరు అంతగా ప్రశంసించి: వ్యాసాలు, పుస్తకాలు రాసి ఆగి ఆగి ఒక్కసారిగా విరుచుకు పడుతున్నారేమిటి ? అని కొందరు ప్రశ్నించారు. కొన్ని కారణాలైనా ముందుగా 73 జన్మది సందేశంలో సందేహ నివృత్తి కోసం చెప్పడం బాధ్యత.

అవి:

1. మనం తెలంగాణ రాష్ట్రం సాధిస్తే ప్రజాస్వామ్య విలువలు , ప్రజాస్వామ్య సంస్కృతి విస్తరిస్తుందనుకున్నాం. ప్రజాస్వామిక తెలంగాణ అవుతుందనుకున్నాం. కాలేదు.

2. బహుజనుల ఓట్లతో గెలిచారు గనక బహుజన తెలంగా అవుతుందనుకున్నాం. కాలేదు.

3. సామాజిక చైతన్యంతో ఉద్యమించి సాధించిన తెలంగాణ కనక సామాజిక తెలంగాణ అవుతుందనుకున్నాం. కాలేదు.

4. ఉద్యమ చైతన్యంతో పాలన సాగుతుందనుకున్నాం. టి ఆర్ ఎస్ ఇక రాజకీయ పార్టీ మాత్రమే అన్నారు. అవకాశ వాదాలకు ప్రాధాన్యత ఇచ్చారు. ఉద్యమ కారులకు పాలనలో ప్రాధాన్యత దక్క లేదు.

5. సమ్యక్ దృష్టితో పరిపాలన దక్షుడౌతాడను కున్నాం. చేత కాదని నిరూపించుకున్నారు.

6. ప్రజలను ప్రేమిస్తాడనుకున్నాం. ప్రజలను ఓటర్లుగా మాత్రమే చూస్తాడని అనుకోలేదు. వారి కష్టాల్లో ఎన్నడూ ఓదార్పు నందిందించడని భావించ లేదు.

7. ప్రజలను మరిచి తన సుఖం చూసుకున్నారు. తన ఫాం హౌస్, తన ప్రగతి భవన్, తన కులం, తనవంశీకులు బాగు పడితే చాలనుకున్నాడు.

8. చక్కిలి గిలి చేసి నవ్వించినట్టు, పిల్లలకు చాక్లెట్లు ఇచ్చి మురిపించినట్టు ఆకర్శనీయమైన నినాదాలు, పథకాల పేర్లు, మైమరిపించే మాటలు చెప్పినాడు. ఆసరా పెన్షన్ , కళ్యాణ లక్ష్మి , డబల్ బెడ్ రూం అంటే మురిసి పోయాము. గొంగడి కప్పిండనుకున్నాం. అది మమ్మల కొరిగిందే అని గ్రహించ లేక పోయాము.

9. మిషన్ భగీరథ అందకరికి ఇంటింటికి నల్లా నీరు వచ్చేసింద టే కావచ్చు మాకు తప్ప అందరికి వచ్చిందని భ్రమ పడ్డాము.

10. డబల్ బెడ్ రూం మాకు తప్ప అందరికి వచ్చిందని అందరం అనుకున్నాం.

11. నేతన్నలకు 1200 కోట్లు అంటే మా వూర్లె తప్ప అంతట ఇచ్చిండేమో అని అందరనుకున్నారు.

12. మంచి మంచి మాటలు చెప్తే అవన్ని నిజమని నమ్మినాము. భ్రమలలో మునిగి తేలినాము. ఎండ మావుల తీరు, ఇంద్ర దనస్సు తీరు మురిపించడమే తప్ప మన చేతికి అందేది కాదని ఆలస్యంగా గ్రహించాము. చెప్పినయన్ని నిజమని ప్రశంసించినాము. వ్యాసాలు రాసినాము. ప్రజలను ఒప్పించినాము. ఓట్లు వేయించినాము.

13. మేము సంకలో వుంటే మిగతా గొర్రెలన్ని తమ వాడున్నడని తమకు మేలు చేస్తడని భ్రమల్లో బతుకు తున్నారని ఓట్లేస్తున్నారని అర్థమైంది. ఇది మన మేలు కోరే ప్రభుత్వం కాదని చెప్పాలంటే సంక దిగి తనవారిలో కలిసి పోవడం చైతన్య పరచడం ముఖ్యం అనుకున్నాము. బహుజన తెలంగాణబహుజన రాజ్యాధికారంతోనే సాధ్యమని అమృతం వారికిచ్చి పంచుమనడం తప్పని తెలుసుకున్నాము.

14. ఎంతో పోరాటం చేసి సంఘర్షణ చిలికి అధికారం అనే అమృతం సాధించాము. పంచుమని అమృత భాండాన్ని కెసిఆర్ చేతికిచ్చాము. అమృతం అందరికి సమానంగ పంచ లేదు. వెలమలకు, రెడ్లకు పెద్ద చెంబులలో నింపాడు.

15. ఆ అమృతం ఉద్యమ కారులకు పోయకుండా అవకాశవాదులకు పంచాడు.

16.సగం జనాభా అయిన బీసీలకు అమృతం వంటి అధికారాన్నిచ్చే సగం సీట్లు సగం ఇవ్వలేదు. సగం పదవులు పంచలేద

17. మహిళలు సగం మంది. మహిళలకు సగం సీట్లివ్వ లేదు. సగం అమృతం సగం అధికారం పంచ లేదు.

18. జీవించే అమృతాన్నిచ్చే మూడు లక్షల ఉ ద్యోగాలు ఇస్తాడనుకున్నాం. ఇవ్వ లేదు. ఉన్నత విద్య నైపుణ్యాలకు అమృతం పంచుతాడనుకున్నాం. నోర్లు ఎండి పోయినవి. ఉన్నత విద్య ఎడారి అవుతున్నది. ఉద్యమ కేసులు రద్దు చేస్తారనుకున్నాం. చేయ లేదు.

19. ప్రజలెన్నుకున్నాక ప్రజలకు అందుబాటులో ఉంటారనుకున్నాం. అది జరగ లేదు. ప్రజలకు అందుబాటులో లేకపోవడం మమ్మల్ని కలిచి వేసింది.

20. చెప్పేదొకటి చేసేదొకటి . అధికారంలో వుండే వారి మాటలకు అర్థాలే వేరని తెలుసు కోలేక పోయాము. ఇపుడు తెలుసు కున్నాము.

21. ఏనుగుకు రెండు రకాల దంతాలు. తినేదంతాలు మనకు కనిపించవు. చూపుడు దంతాలే మనకు కనిపిస్తాయని తెలుసుకున్నాము.

22. దైవ భక్తి గనక పాప భీతి ఎక్కువ అనుకున్నాం. వారికి పాప భీతి అన్నది లేదని తెలుసు కున్నాము. దయ జాలి గుణం అనుకున్నాం. ఏ మాత్రం దయ, కృతజ్ఞత లేని కిరాతకుని హృదయం అని ఈటల రాజేందర్. దె పగ బట్టిన తీరుతో తెలుసుకున్నాము. ఆస్తులు, బంగారం, అధికారం, సుఖ భోగాలంటే జయ లలిత కన్న ఎన్నో రెట్లని ఆలస్యంగా తెలుసుకున్నాము.

23. ఓపిక పట్టి పట్టి ఇక అధికారం మనం ఇచ్చినంత కాలం మారడు అనే అవగాహనకు ఆలస్యంగా వచ్చాము. మమ్ముల చూసి ఆయనను మంచోడనుకున్నారు. మా మాటలు నమ్మి చాలా మంచోడనుకున్నారు. అలా మేము మోసపోయి మిమ్ముల మేసగించినట్టందని గ్రహించి సత్యాన్వేషణకు కదిలాము. మమ్ముల జూసి ఆయనకు ఓట్లేయడం వేటగాని శికారు పిట్టలై పోయామని అర్థం చేసుకునే సరికి ఆలస్యమై పోయిందని గమనించాము.

24. దాంతో ప్రెషర్ కుక్కర్ లోలోన ఉడికి ఆవిరై ఒక్క సారిగా మూత, బిరడా ఎగిరి పోయినట్టు, విజిల్ రాకుండా కట్టడి చేస్తే ఇలా జరుగుతుంది. ప్రెషర్ కుక్కర్ విజిల్ కన్నా ముందే ధర్మ గంట పిలుపుకు దర్శనమైతే సమస్యలు సామరస్యంగ పరిష్కారమ వుతాయి.

25. సమ్యక్ దృష్టి లేక పోవడం, పరిపాలన అసమర్థత వల్ల ఈ సమస్యలు ఏర్పడుతున్నాయి.

26 అగ్రకుల పాలకులు ఎంత గొప్ప ఉపన్యాసాలు, ఎన్ని గొప్ప కార్యాలు చేసినా వారి అసలు స్వభావం ఏమిటో రహస్యం విప్పిన నా తాత్విక రచనలు చదవాలి. మాస్టార్జీ పాట గుర్తు చేసుకోవాలి.

“ ఈ దేశం నీదన్నగాని రాజ్యమడగ మన్ననా
దళితుడ ఈ దేశాన్ని నిన్నేలద్ద నా
నిన్ను ఓటేయ మన్నగాని సీట్లనడగమన్నా
బహుజనుడ ఈ దేశాన్ని నిన్నేలద్దన్నా
బర్ల నిస్తా గొర్ల నిస్తా పాడు బంజెరు భూములిస్తా
బతుకు దెరువు గడవనీకి బ్యాంకు లోను అప్పులిస్త.
అధికారం అసలు లేని పదవులెన్నంటె అన్ని ఇస్త.
నీకు అన్ని ఇస్త న్న గాని
అధికారమిస్తన్ననా
బహుజనుడా ఈ దేశాన్ని నిన్నేలద్దన్నా..!” అనే విషయం సదా గుర్తుంచుకోవాలి.

27. కెసిఆర్ బీసీ వ్యతిరేకి. మహిళా వ్యతిరేకి. విద్యార్థులకు వ్యతిరేకి. ఉన్నత విద్య వ్యతిరేకి. ప్రశ్నించడానికి, ప్రశ్నకు వ్యతిరేకి. భిన్నాభి ప్రాయ ప్రకటనకు వ్యతిరేకి. ఇవన్నీ భారత రాజ్యాంగ వ్యతిరేక చిహ్నాలు. అందుకే రాజ్యాంగం ద్వారా ఎన్నికైన ముఖ్య మంత్రి పదవి చెప్పుతో సమానం అన్నాడు. ఇలాంటి వారిని బర్రఫ్ చేయాలని అడ్వకేట్లు ప్రతి పక్షాలు కోరాలి. కేసులు వేయాలి. రాష్ట్ర ప్రతిని కలవాలి. కెసిఆర్ ఆర్టీ సంగాల వ్యతిరేకి. ఉపాధ్యాయ సంగాల వ్యతిరేకి. కార్మిక సంగాల వ్యతిరేకి. సంగాలు ఉండడానికి వ్యతిరేకి. ప్రతి పక్షాలుండడానికి వ్యతిరేకి. నామినేటెడెట్ పోస్టులు నింపడానికి , సహచరులు అనుచరులు ఎదగడానికి వ్యతిరేకి. అధికారమంతా తనకే కావాలనే దురాశా పరుడు. ప్రజాస్వామ్యం అంటే కలిసి పని చేయడం. అందరికి అమృతాన్ని అధికారాలను పంచడం. సంపద పెండం సక్రమంగా పంచడం.

ప్రియమైన ప్రజలారా! ఈ రాష్ట్రాన్ని కాపాడుకోవడం, ప్రజలకు వాస్తవాలు చెప్పి బీసీ రాజ్యాధికారం వైపు ముందుకు సాగడానికి ప్రారంభించిన “ ఫూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి “ యాత్రకు మీ సహకారం అవసరం.

బీసీల్లారా! మహిళల్లారా!

మేల్కొనండి. భ్రమలు వీడండి. మిమ్మల్ని మీరు నమ్ము కొండి. అగ్ర కులాల పాలన నమ్ముకుంటే అడుక్కునే హక్కు వస్తుంది గా ని రాజ్యాధికారం రాదు.

రాజ్యాధికారం బీసీల చేతిలోనే వుంది. మీ ఓటే మీ వారిని రాజ్యాధికారానికి తెచ్చే ఆయుధం.

**ఫూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి.**

## నూతన సాంకేతికత వినియోగించుకొని గ్రామీణ ప్రాంతాలలో రోడ్ల నిర్మాణం చేపట్టాలి: జిల్లా కలెక్టర్ భారతి హొూళికేరి



మంచిర్యాల బ్యూరో, ఆగష్టు 21, ప్రజాపాలన :నూతన సాంకేతికత వినియోగించుకొని గ్రామీణ ప్రాంతాలలో రోడ్ల నిర్మాణం చేపట్టాలని జిల్లా కలెక్టర్ భారతి హొూళికేరి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ భవన సమావేశ మందిరంలో భారత్ కి ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ద్వారా ఏర్పాటు చేసిన సెమినార్లో శాసనమండలి సభ్యులు పురాణం సతీష్, మంచిర్యాల శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్రావు, పంచాయతీరాజ్ ఈ. ఈ. ప్రకాష్ లతో కలసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 70 సంవత్సరాలు దాటిన సందర్భంలో ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం ద్వారా పల్లెలు, కుగ్రామాలకు రోడ్డు సదుపాయం కల్పించడంతో మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాలకు రోడ్డు నిర్మాణం చేపట్టి రవాణా సౌకర్యం కల్పించడం ద్వారా గ్రామాల అభివృద్ధి శరవేగంగా జరుగడంతో పాటు గ్రామాల మధ్య సత్సంబంధాల అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. ఇంజనీర్లు ఏ శాఖ వారైన నూతన సాంకేతికతను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ గ్రామీణ ప్రాంతాలలో లభించే వనరులను వినియోగించుకొని త్వరగా రోడ్డు నిర్మాణ పనులు చేసేందుకు ఇలాంటి సెమినార్ల ఆవశ్యకత ఉందని తెలిపారు. 2000 సంవత్సరంలో మాజీ ప్రధానమంత్రి దివంగత అటల్ బిహారీ వాజ్పేజీ ప్రధానమంత్రి సడక్ యోజన కార్యక్రమాన్ని ప్రారంభించారని, గ్రామీణ ప్రాంతాలను కలుపుకొని రోడ్లు, కల్వర్టులు, వంతెనలు ఏర్పాటుతో పాటు గిరిజన, వెనుకబడిన ప్రాంతాలకు రోడ్డు సౌకర్యం కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ పథకం క్రింద ఫేజ్-1లో 201 కోట్ల రూపాయల వ్యయంతో 80 పనులు చేపట్టడం జరిగిందని, ఫేజ్-2లో 53 కోట్ల 62 లక్షల రూపాయల వ్యయంతో 12 పనులు, ఫేజ్-3లో బ్యాచ్-1లో 31 కోట్ల 21 లక్షల రూపాయల వ్యయంతో 7 పనులు, బ్యాచ్-2లో 42 కోట్ల 39 లక్షల రూపాయల వ్యయంతో 15 పనులు చేపట్టి పురోగతిలో ఉన్నాయని తెలిపారు. రహదారుల అభివృద్ధిలో ఇంజనీరింగ్ అధికారులు, గుత్తేదారుల పాత్ర కీలకమైనదని, నాణ్యత ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నరేందర్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సత్యనారాయణ, పంచాయతీరాజ్ డి. ఈ.లు, ఏ.ఈ.లు, గుత్తేదారులు, జెడ్.పి.టి.సి.లు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ పరిషత్ భవన నిర్మాణానికి శంఖుస్థాపన



మధిర, ఆగష్టు 21, ప్రజాపాలన ప్రతినిధి: శివాలయం రోడ్లోని బ్రాహ్మణ పరిషత్ స్థలంలో బ్రాహ్మణ సంక్షేమ భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని ఉదయం 8:37 నిమిషాలకు పరిషత్ పెద్దలతో చేయడం జరిగింది. ఈ సందర్భంగా పరిషత్ అధ్యక్షులు శ్రీ వేమవరపు వెంకటేశ్వర శర్మ మాట్లాడుతూ.స్థల దాతలైన అవధానుల సోదరులకు ధన్యవాదాలు తెలుపుతూ, ఎన్నో సంవత్సరాల బ్రాహ్మణుల స్వప్నం నెరవేరబోతుందని, ఈ బృహత్తర భవన నిర్మాణ కార్యక్రమం భగవంతుని ఆశీస్సులతో సత్వరమే పూర్తి కావాలని ఆకాంక్షించారు. భూమిపూజ కార్యక్రమానికి విచ్చేసిన మధిర ప్రముఖులందరికీ, ముఖ్య అతిథులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.భవనానికి ముగ్గు పోసిన వాస్తు పండితులు శ్రీ భట్లపెనుమర్తి రాజేశ్వర శర్మ సన్మానించారు.ఈ కార్యక్రమంలో శ్రీ శివరాజు శ్రీనివాసరావు, శ్రీ కప్పగంతు పట్టాభి రామ శర్మ శ్రీ కపిలవాయి జగన్ కృష్ణ , శ్రీ గడ్డమణుగు కోటేశ్వరరావు , శ్రీ పెగళ్ళ పాటి ప్రసాద రావు , శ్రీ అవధానుల లక్ష్మీ సుబ్రహ్మణ్యశాస్త్రి, శ్రీ అవధానుల భాస్కర శాస్త్రి , శ్రీ జక్కేపల్లి మురళీ కృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు.

## శాశ్వత ప్రణాళికతో అభివృద్ధి, పది రోజుల కోసం కాదు: పదేళ్లు గుర్తు ఉండేటట్లు అభివృద్ధి



బాలాపూర్: ఆగష్టు 21, ప్రజాపాలన ప్రతినిధి: నా నియోజకవర్గం... నా సమస్య.. నా ఇల్లు... ఎలా ఉండాలన్ని అభి వృద్ధిలో ముందుకు సాగుతున్నామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి పేర్కొన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని పలు డివిజన్లలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన తెలంగాణ విద్యా శాఖ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి. 1,2,3,21,22,32 డివిజన్లకు సంబంధించిన బీటీ రోడ్డు నిర్మాణ పనులు సుమారు 62 కోట్ల రూపాయలు, 3 డివిజన్ లోని నవారు జంగారెడ్డి కాలనీ, ఆర్ బి ఆర్ కాలనీ, సి ఎం ఆర్ కాలనీ లలో 32 లక్షల రూపాయలు, 4వ, 5వ డివిజన్ల కు సంబంధించిన సీ సీ రోడ్డు నిర్మాణం కొరకు 50 లక్షల రూపాయలతో, 5 డివిజన్ లోని నవార్ యాదిరెడ్డి కాలనీ, వినాయక హిల్స్ సంబంధించి 93 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్, ప్రజాప్రతినిధులు, కార్పొరేషన్ అధికారులతో కలిసి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి శనివారం శ్రీకారం చుట్టారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.... కార్పొరేషన్ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నామని అందుకు ప్రజల సహకారం అవసరమని ఆమె అన్నారు. దశలవారీగా పనులు పూర్తి చేస్తామని అందులో ఏమాత్రం వెనకాడబోమని అన్నారు. మన పూర్వీకులు మనకు ఇచ్చిన చెరువులు కుంటలు గొలుసుకట్టు ఒకదానితో ఒకటి లింక్ ఏర్పాటు, వాటిని సుందరీకరణ లో 23 కోట్ల వ్యయంతో పూర్తవుతాయని హామీ ఇచ్చారు. నా ఇల్లు ఎలా పరిశుభ్రంగా ఉ ంచుకోవాలినీ అదేవిధంగా నియోజకవర్గం కూడా అభివృద్ధిలో ముందడుగు నిలవాలని ఆకాంక్ష అన్నారు. ఇండ్లు సర్వేలో వెల్లడైందె మెట్రో లైన్ ఆ సర్వే ప్రకారం నీటి ఇస్తున్నారు. కానీ ఇక్కడ కాలనీలో ఇల్లు సర్వేలో తక్కువ ఇవ్వడం వల్ల కాలనీలు ఇండ్లు ఎక్కువగా ఉండి నీటి సమస్య ఏర్పడుతుందిని అన్నారు. ఆ సమస్య లేకుండా తొందర్లోనే పూర్తి చేస్తానని చెప్పారు.నా నియోజకవర్గంలోని ప్రతి మహిళా మణులు వాళ్ల ఇంటి ఆడపడుచులాగా గౌరవ ఇస్తున్నందుకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, డీఈఈ అశోక్ రెడ్డి, ఏ ఈ రాంప్రసాద్ రెడ్డి, కార్పొరేషన్ అధికారులు, కార్పొరేషన్ కార్పొరేటర్లు పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, రామిడి మాధురి విరకర్ణ రెడ్డి, సంరెడ్డి స్వప్న వెంకట్ రెడ్డి, బోయపల్లి దీపికా శేఖర్ రెడ్డి, సుర్ణ గంటి అర్జున్, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, ముత్యాల లలితా కృష్ణ, భీ మిడి స్వప్న జంగారెడ్డి, ఇతర కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, చప్పిడి సంతోష్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, తుఫాన్ రెడ్డి, మీర్పేట్ కార్పొరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కామేశ్వర్ రెడ్డి, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గడువులోగా జిల్లా పరిషత్ సమావేశ మందిరం పూర్తి చేయాలి:జిల్లా కలెక్టర్ భారతి హొూళికేరి

మంచిర్యాల బ్యూరో,ఆగష్టు 21, ప్రజాపాలన :నిర్ణీత గడువులోగా జిల్లా పరిషత్ సమావేశ మందిరం పూర్తి చేసి ఈ నెల 26న జరిగే సర్వసభ్య సమావేశం రోజున ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ భారతి హొూళికేరి అన్నారు. శనివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరం పనులను పరిశీలించి అధికారులకు తగు సూచనలు, సలహాలు చేశారు. సుమారు 150 మంది సమావేశానికి హాజరయ్యే సామర్థ్యం గల ఈ హాలులో అవసరమైన వేదిక, అధికారులు, ప్రజాప్రతినిధులు, సభ్యులకు అనుగుణంగా ప్రొటోకాల్ ప్రకారం కుర్చీలు ఇతరత్రా సమకూర్చాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నరేందర్, పంచాయతీరాజ్ ఈ. ఈ. ప్రకాష్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహానికి హాజరైన కుంభం



వలిగొండ ప్రజా పాలన ప్రతినిధి మండల కేంద్రంలో శనివారం స్థానిక దేవిశ్రీ గార్డెన్స్ లో వాస్తవ్యులు పంజాల రమేష్ గౌడ్ కుమారుని వివాహానికి యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఆయన వెంట నాయకులు బోల శ్రీనివాస్ కాసుల వెంకన్న భక్తిని లింగయ్య పబ్బు సురేందర్ తదితరులు ఉన్నారు.

## కాబూల్ ఎయిర్పోర్ట్‌లో 150 మంది బంధీ..

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పుడు ఆఫ్ఘనిస్తాన్ తాలిబన్ల రాజ్యంగా మారింది. అయితే ప్రభుత్వ ఏర్పాటు అక్కడ కీలకంకానున్నది.

తాలిబన్ నేత బరాదార్‌ను 2010లో పాకిస్థాన్‌లో అరెస్టు చేశారు. అమెరికా వత్తిడి వల్ల ఆయన్ను 2018 వరకు కస్టడీలో ఉంచారు. ఆ తర్వాత ఆయన్ను ఖతార్‌కు తరలించారు. దోహాలో ఉన్న తాలిబన్ పొలిటికల్ ఆఫీసుకు అధిపతిగా అతన్ని నియమించారు. ఆఫ్ఘన్ నుంచి అమెరికన్ దళాలు వెనక్కి వెళ్లడానికి కీలకమైన సమావేశాలను ఆయనే నిర్వహించారు. దోహాలో జరిగిన శాంతి ఒప్పందాల్లో పాల్గొన్నారు. నిజానికి ఖతార్ నుంచి మూడు రోజుల క్రితమే బరాదార్ తాలిబన్లకు కేంద్రమైన కాందహార్ చేరుకున్నాడు.

# మెగా ఫ్యామిలీ శ్రావణ సందడి



మెగా ఫ్యామిలీ నాలుగు తరాల వారిని ఇక్కడ చూడవచ్చు. మెగా స్టార్ చిరంజీవి అమ్మగారు... భార్య మరియు చరణ్ భార్య ఇంకా చిరంజీవి మనవరాలు ఇలా ఈ నలుగురు కూడా శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మి వ్రతం చేశారు. ఆ సందర్భంగా తీసిన ఈ ఫొటో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. చిరంజీవి సతీమణి మరియు ఉపాసనలు నిర్వహించిన ఈ వ్రతం అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. ప్రతి సందర్భంలో కూడా ఉపాసన తన అత్తవారింటితో కలిసి జరుపుకోవడం మెగా ఫ్యాన్స్ కు కన్నుల పండుగగా అనిపిస్తుంది. ఉపాసన వ్యాపారవేత్తగా ఎంత బిజీగా ఉన్నా కూడా ఇలాంటి సమయాల్లో కుటుంబంతో గడుపుతూ ప్రతి ఒక్కరికి సమ ప్రాధాన్యంను ఇస్తూ ఉంటారు. మెగా స్టార్ చిరంజీవి కుటుంబం అంతా ఇలా చూస్తు ఉంటే కన్నుల పండుగగా ఉందంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. చిరంజీవి కుటంబంకు చెందిన నాలుగు తరాల వారు ఇలా ఒకే ఫ్రేమ్ లో ఆడవారు కనిపించడం చాలా అరుదైన ఫొటో అంటూ మెగా అభిమానులు తెగ షేర్ చేస్తున్నారు. చిరంజీవి ఫ్యామిలీ ఇలాంటి పండుగలు మరియు ప్రత్యేక సందర్భాల్లో తప్పకుండా కలుస్తూ ఉంటారు. మరోసారి ఈ కలయిక జరిగింది. కన్నుల పండుగగా కన్నుల విందుగా అన్నట్లుగా మెగా ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ వ్రతానికి సంబంధించిన మరిన్ని ఫొటోలు వీడియోలు వచ్చి ఉంటే బాగుండేది అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. మొత్తానికి మెగా ఫ్యామిలీ వేడుక శ్రావణ శుక్రవారం సందడి హడావుడి అన్ని విధాలుగా బాగుంది అంటూ కామెంట్స్ వినిపిస్తున్నాయి.

# చిరు.. బాలయ్య ఫైట్ అనుకుంటే వైష్ణవ్ ఎంట్రీ!



దసరా సీజన్ కు ఆర్ ఆర్ ఆర్ సినిమా రాదని దాదాపుగా కన్ఫర్మ్ అయ్యింది. ఒకటి రెండు రోజుల్లోనే ఆ విషయాన్ని చిత్ర యూనిట్ సభ్యులు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మరీ ప్రకటించబోతున్నట్లుగా సమాచారం అందుతోంది. ఆర్ ఆర్ ఆర్ సినిమా విడుదల తేదీ మారుతున్న నేపథ్యంలో దసరాకు చిరంజీవి నటిస్తున్న ఆచార్య మరియు బాలయ్య నటిస్తున్న అఖండ సినిమాలు ఒకటి రెండు రోజుల తేడాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లుగా అంతా భావించారు. కాని ఆచార్య సినిమా ఇప్పట్లో వచ్చే దాఖలాలు కనిపించడం లేదు. సినిమా కాస్త ఆలస్యం అయినా పర్వాలేదు కాని మంచి టైమ్ ను చూసి విడుదల చేయాలని భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. దసరాకు ఆచార్య దాదాపుగా లేనట్లే అని మెగా కాంపౌండ్ నుండి విశ్వసనీయ సమాచారం అందుతోంది. దాంతో దసరకు అఖండ మాత్రమే బరిలోకి దిగబోతున్నాడు అనుకుంటున్న సమయంలో మెగా హీరో వైష్ణవ్ తేజ్ రెండవ సినిమా కొండ పొలం విడుదలకు సిద్దం అయ్యింది. దసరాకు కాస్త ముందు ఈ సినిమాను బరిలోకి దించబోతున్నారు. కాస్త అటు ఇటుగా ఈ సినిమా దసరా సందర్భంగానే రాబోతున్నట్లుగా అనుకోవాలి. చిరంజీవి ఆచార్య తో దసరా కు అభిమానుల ముందుకు వస్తాడు అనుకుంటే క్రిష్ దర్శకత్వంలో చేసిన కొండ పొలం సినిమాతో మెగా మేనల్లుడు వైష్ణవ్ తేజ్ వచ్చేందుకు సిద్దం అవుతున్నాడు. ఆర్ ఆర్ ఆర్ సినిమా ఆలస్యం విషయం అధికారికంగా ప్రకటన వచ్చిన తర్వాత మరి కొన్ని సినిమాలు కూడా దసరా బరిలో నిలిచే అవకాశాలు ఉన్నాయి అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. చిరంజీవి ఆచార్య సినిమా కాకుండా మెగా ఫ్యామిలీ నుండి కొండ పొలం మాత్రమే దసరా సీజన్ లో నిలువబోతుంది. అఖండ సినిమా విడుదల తేదీ విషయంలో ఒకటి రెండు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. కొండ పొలం కు కాస్త అటు ఇటుగానే అఖండ సినిమా విడుదల తేదీ ఉంటుందనే అభిప్రాయంను మీడియా వర్గాల వారు వ్యక్తం చేస్తున్నారు. అఖండ సినిమా పై ఉన్న అంచనాల నేపథ్యంలో దసరాకు విడుదల చేస్తే ఖచ్చితంగా మంచి వసూళ్లు నమోదు అయ్యే అవకాశం ఉంది. బాలయ్య మరియు బోయపాటి కాంబో మూవీ అవ్వడం వల్ల అంచనాలు భారీగా ఉన్నాయి. అంచనాలకు తగ్గట్లుగా సినిమా ఉంటుంది అనే నమ్మకంతో ఉన్నారు. ఇక ఉప్పెన వంటి బ్లాక్ బస్టర్ సినిమా తర్వాత క్రిష్ వంటి మంచి దర్శకుడి దర్శకత్వంలో వైష్ణవ్ తేజ్ చేసిన సినిమా అవ్వడం వల్ల కొండ పొలం ఖచ్చితంగా మంచి విజయాన్ని సొంతం చేసుకుంటుంది అనే నమ్మకంను ఇండస్ట్రీ వర్గాల వారు వ్యక్తం చేస్తున్నారు. కనుక ఈ రెండు సినిమాలు కూడా దసరా సీజన్ లో నువ్వా నేనా అన్నట్లుగా పోటీ పడే అవకాశాలు ఉంటాయని ఇండస్ట్రీ వర్గాల వారు నమ్మకంగా చెబుతున్నారు. రాజమౌళి తన ఆర్ ఆర్ ఆర్ సినిమా విడుదల తేదీ విషయంలో వారం రోజుల్లో స్పష్టత ఇస్తే మరిన్ని సినిమాలు దసరా సీజన్ కు రెడీ అవుతాయి. మరి వాటితో ఈ రెండు సినిమాలు ఎలా పోటీ పడుతాయి అనేది కూడా చూడాలి. గతంలో పలు సందర్భాల్లో చిరంజీవి మరియు బాలయ్య లు పోటీ పడ్డారు. అయితే ఈ సారి మాత్రం దసరా సీజన్ లో చిరు మేనల్లుడు మరియు బాలయ్య పోటీ కి సిద్దం అవుతున్న నేపథ్యంలో మరో సారి మెగా మరియు నందమూరి అభిమానుల

# సర్కారు వారి పాట హిట్ కొడితే 'పుష్ప' రెడీ!!



అల్లు అర్జున్ వరుసగా కమర్షియల్ సక్సెస్ ల కోసం మంచి దర్శకులను పడుతున్నాడు. కథ విషయంలోనే కాకుండా దర్శకుడి విషయంలో కూడా చాలా జాగ్రత్తలు తీసుకుంటున్న అల్లు అర్జున్ వరుసగా మంచి దర్శకుల లైనప్ ను మెయింటెన్ చేస్తున్నాడు. ఇప్పటికే రంగస్థలంతో బ్లాక్ బస్టర్ దక్కించుకున్న సుకుమార్ తో పుష్ప ను చేస్తున్నాడు. పుష్ప రెండు పార్ట్ లుగా రాబోతున్న విషయం తెల్సిందే. పుష్ప రెండు పార్ట్ ల గ్యాప్ లో వకీల్ సాబ్ చిత్ర దర్శకుడు వేణు శ్రీరామ్ దర్శకత్వంలో ఐకాన్ సినిమాను చేయబోతున్న విషయం తెల్సిందే. ఐకాన్ సినిమాను అతి త్వరలోనే పట్టాలెక్కించేందుకు గాను ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇలా మంచి కంటెంట్ ఉన్న.. లక్ ఉన్న దర్శకుడిని బన్నీ అందిపుచ్చుకుంటున్నాడు అంటూ ఇండస్ట్రీ వర్గాల టాక్. ప్రస్తుతం సినిమాలకు సంబంధించిన చర్చలను బన్నీ చేస్తూనే ఉన్నాడట. వరుసగా ఆయన టీమ్ కథలు వింటున్నారని తెలుస్తోంది. ఇప్పటికే పలువురు దర్శకులకు ఓకే చెప్పిన బన్నీ త్వరలో పరశురామ్ దర్శకత్వంలో ఒక సినిమాను కూడా చేసేందుకు ఓకే చెప్పాడా అంటే ఔను అనే ప్రచారం ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తుంది. అయితే అంతకు ముందు పరశురామ్ సర్కారు వారి పాట సినిమాను సక్సెస్ చేసుకోవాల్సి ఉంటుందట. సర్కారు వారి పాట సినిమా సక్సెస్ అయితే అల్లు అర్జున్ తో పరశురామ్ సినిమా పట్టాలెక్కడం కన్ఫర్మ్ అంటూ గుసగుసలు వినిపిస్తున్నాయి. సర్కారు వారి పాట సూపర్ హిట్ అవ్వకున్నా కూడా మంచి టాక్ దక్కించుకున్నా కూడా అల్లు అర్జున్ తో పరశురామ్ సినిమా ఉంటుంది అనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. దర్శకుడు పరశురామ్ గతంలోనే గీతా ఆర్ట్స్ లో ఒక సినిమా చేయాల్సి ఉంది. అది సర్కారు వారి పాట సినిమా తర్వాత ఉంటుందని ఇండస్ట్రీ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. గీత గోవిందం వంటి బిగ్గెస్ట్ సక్సెస్ తర్వాత మహేష్ బాబు తో పరశురామ్ సినిమా చేసే అవకాశం దక్కించుకున్నాడు. సర్కారు వారి పాట సినిమా హడావుడి కాన్సెప్ట్ లుక్ మరియు టీజర్ చూస్తుంటే సినిమా ఖచ్చితంగా బ్లాక్ బస్టర్ అయ్యేలా ఉంది. అదే కనుక జరిగితే అల్లు అర్జున్ నుండి పిలుపు రావడం ఖాయం.. వచ్చే ఏడాది చివరి వరకు లేదా 2023 వరకు అయినా బన్నీ హీరోగా పరశురామ్ సినిమా పట్టాలెక్కే అవకాశాలు ఉంది అంటూ విశ్వసనీయ సమాచారం అందుతోంది. మరో వైపు అల్లు అర్జున్ పుష్ప సినిమా షూటింగ్ చకచక జరుగుతోంది. మొదటి పార్ట్ షూటింగ్ కు వచ్చే నెలలో గుమ్మడి కాయ కొట్టేసే ఉద్దేశ్యంతో మేకర్స్ ఉన్నారు. భారీ అంచనాల నడుమ రూపొందుతున్న సర్కారు వారి పాట చిత్రీకరణ విషయంలో మహేష్ బాబు చాలా సంతృప్తిగా ఉన్నాడట. అందుకే పరశురామ్ విషయంలో అల్లు అర్జున్ చాలా పాజిటివ్ గా ఉన్నారని.. సర్కారు వారి పాట ఫలితాన్ని బట్టి పరశురామ్ కు డేట్లు ఇచ్చే విషయాన్ని బన్నీ ఆలోచిస్తాడు అంటూ గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే బన్నీకి పరశురామ్ రెండు మూడు స్టోరీ లైన్స్ వినిపించారనే వార్తలు కూడా వస్తున్నాయి. అతి త్వరలోనే ఈ ప్రాజెక్ట్ విషయమై మరింత స్పష్టత వస్తుందేమో చూడాలి. సర్కారు వారి పాట సినిమాను వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. మహేష్ బాబును సరికొత్తగా పరశురామ్ చూపించబోతున్నాడు. కీర్తి సురేష్ హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెల్సిందే.



## ఎనిమీ కోసం థమన్ స్వరపరిచిన 'పడదే' సాంగ్..!




కోలీవుడ్ స్టార్ హీరోలైన విశాల్ – ఆర్య కలిసి నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ ఎంటర్టైనర్ ''ఎనిమీ''. ఆనంద్ శంకర్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో 'గద్దల కొండ గణేష్' ఫేమ్ మృణాళిని రవి హీరోయిన్ గా నటిస్తోంది. తెలుగు తమిళ హిందీ భాషల్లో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని త్వరలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకురాడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల రిలీజ్ చేసిన టీజర్ మంచి స్పందన తెచ్చుకుంది. ఈ క్రమంలో తాజాగా 'ఎనిమీ' నుంచి ''పడదే'' అనే ఫస్ట్ సింగల్ లిరికల్ వీడియోని వదిలారు. 'అడెడే నిను చూసే కనులే.. నీ స్నేహం కోసం కదిలే.. అదిగో నిన్ను చూస్తేనే.. ఏదో కొంచం సంతోషములే..' అంటూ సాగిన ఈ పాటకు థమన్ ట్యూన్ కంపోజ్ చేశారు. 'పడదే' సాంగ్ కు అనంత శ్రీరామ్ లిరిక్స్ అందించగా.. సింగర్ పృథ్వీ చంద్ర ఆలపించారు. ఈ పెప్పీ సాంగ్ విశాల్ – మృణాళిని లపై షూట్ చేయబడింది. ఇందులో విశాల్ డ్యాన్స్ మూవ్స్ అలరిస్తున్నాయి. ఈ చిత్రానికి థమన్ సంగీతం సమకూర్చగా.. శ్యామ్ సీఎస్ బ్యాగ్రౌండ్ స్కోర్ అందించారు. 'ఎనిమీ' చిత్రంలో విశాల్ హీరోగా.. ఆర్య నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించనున్నారు. ఇందులో ప్రకాష్ రాజ్ – మమతా మోహన్ దాస్ – తంబి రామయ్య – కరుణాకరన్ ఇతర పాత్రల్లో కనిపిస్తున్నారు. ఆర్డీ రాజశేఖర్ ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ అందించగా.. రేమాండ్ డేర్రిక్ క్రాస్తా ఎడిటింగ్ వర్క్ చేశారు. మినీ స్టూడియోస్ పతాకంపై ఎస్. వినోద్ కుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

## ఇంట్రెస్టింగ్..బాస్ బర్త్ డే సెలెబ్రేషన్స్ లో ప్రభాస్.!



లెజెండరీ హీరో మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజుకి ఇంకా కొన్ని గంటలే సమయం ఉన్నందున మెగా ఫ్యాన్స్ ఈసారి వేడుకలు కూడా తారా స్థాయిలో జరపాలని చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఆల్రెడీ ఎన్నో భారీ ప్లానింగులు అటు ఆన్ లైన్ మరియు ఇటు ఆఫ్ లైన్ లో కూడా చేసిన మెగా ఫ్యాన్స్ ఈసారి మరింత స్పెషల్ గా ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. అయితే ఇప్పుడు ట్రెండ్ మారుతుండడంతో తమ అభిమాన హీరోల కోసం యాతర హీరోలను కూడా కొన్ని ఆన్ లైన్ మీటింగ్స్ కి స్పెషల్ గెస్టులుగా ఆహ్వానిస్తున్నారు. మరి ఇస్రాయి బాస్ బర్త్ డే పాన్ ఇండియన్ సూపర్ స్టార్ ప్రభాస్ పాల్గొననున్నట్టు తెలుస్తుంది. ఈరోజు జరిగే జూమ్ మీట్ లో ప్రభాస్ పాల్గొననున్నట్టుగా తాజా సమాచారం. దీనితో ప్రభాస్ ఈ మీటింగ్ లో ఏ చెప్పనున్నాడు అన్న దానిపై సినీ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com, prajapalana2017@gmail.com Phone:040-23233989